ప్రజాశక్తి

బుధవారం 20 డిసెంబర్ 2023 8 పేజీలు





గుంటూరు పల్నాడు



లక్ష్మీపురం రోడ్డు పనులు శిలాఫలకం

మాసికలతో మమ..!

- గుంటూరులో నిలిచిన అభివృద్ధి పనులు
- రూ.40 కోట్ల బిల్లులు పెండింగ్
- ఎన్నికల కోడ్ భయంతో ముందే సర్దుకుంటున్న కాంట్రాక్టర్లు
- తరుముకొస్తున్న గడువు-స్పందన కరువు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికలకు గడువు సమీపిస్తున్నా గుంటూరులో అభివృద్ధి పనులు వేగం పుంజుకోవడం లేదు. గత ఐదేళ్లలో చెప్పుకోదగ్గ ప్రాజెక్టులేమీ చేపట్టలేదు. రూ.168 కోట్ల అంచనాలతో రూపొందించిన కూరగాయల మార్కెట్ స్థలంలో బహుళంతస్తుల సముదాయం నిర్మించాలనే ప్రతిపాదన కార్యరూపం దాల్చలేదు. గతేడాది సెప్టెంబరు 11న సిఎం జగన్ గుంటూరులో ఇచ్చిన పలు హామీలకు డిపిఆర్‌లే తయారు కాలేదు. శంకర్‌విలాస్ వద్ద ఆర్వోబీ విస్తరణ, పొడిగింపు, నగరంలో నిలిచిపోయిన భూగర్భ డ్రెయినేజి పనుల పునరుద్ధరణ, శ్యామలానగర్, సంజీవనగర్ ఆర్‌యూబి తదితర పనులు కాగితాలకే పరిమితమయ్యాయి.

ఇప్పటికే నగర పాలక సంస్థ అధికారులకు, ఇతర ముఖ్య నాయకులకు మధ్య నెలకొన్న అంతరాల వల్ల గుంటూరులో అభివృద్ధి పనులు ఎక్కడికక్కడ నిలిచిపోతున్నాయి. మరోవైపు ఎన్నికల షెడ్యూలు నిర్ణీత గడువు కంటే ముందే వచ్చే అవకాశం ఉందని ఇటీవల ముఖ్యమంత్రి జగన్ ప్రకటించడంతో ఎన్నికల కోడ్ అమలులోకి వస్తే నిధులు పూర్తిగా నిలిచిపోతాయన్న భయంతో పనులు చేపట్టేందుకు కాంట్రాక్టర్లు వెనుకంజ వేస్తున్నారు. అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపుల్లో జాప్యంపై ఈనెల 11న జరిగిన నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలో కమిషనర్‌కు, మేయర్‌కు మధ్య స్వల్ప వాగ్వాదమూ తలెత్తింది. నిధులు విడుదలలో నెలకొన్న సమస్యలపై అధికార ప్రతిపక్ష పార్టీలకు చెందిన వారు కౌన్సిల్ సమావేశంలో కమిషనర్ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. నిధులు ఎలా విడుదల చేయాలనే అంశంపై మేయర్, ఇతర ప్రజా ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకుంటే తాను ఈ నిర్ణయం అమలు చేస్తానని కమిషనర్ స్పష్టం చేశారు. ఇంత వరకు మేయర్ ఎటువంటి సమావేశం ఏర్పాటు చేయలేదు. నిధుల విడుదలపై నెలకొన్న ప్రతిష్టంభనకు తెరదించలేదు.

నిధుల విడుదలలో నెలకొన్న లోపాల వల్ల నగరంలోని అన్ని వార్డుల్లో రూ.100 కోట్ల మేరకు పనులు నిలిచిపోయాయి. తన నియోజకవర్గంలో రూ.40

▶ 2లో



గుంటూరు శిబిరంలో వంట చేస్తున్న అంగన్‌వాడీలు

అంగన్‌వాడీల పోరాటం ఉధృతం

- సమ్మె శిబిరాల్లో వంటా వార్పు - మరికొన్ని చోట్ల భిక్షాటన
- ప్రభుత్వం దిగొచ్చేదాక సమ్మె కొనసాగిస్తామన్న అంగన్వాడీలు

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

వేతనాలు పెంపు, ఎన్నికల్లో ప్రభుత్వ హామీలు, గ్రాట్యుటీ అమలు తదితర డిమాండ్లతో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు చేపట్టిన నిరవధిక సమ్మె 8వ రోజుకు చేరుకుంది. మంగళవారం గుంటూరు కలెక్టరేట్ వద్ద సమ్మె శిబిరంలోవంటా వార్పు చేపట్టారు. సమ్మె శిబిరంలోనే వంట చేసి, హాజరైన అంగన్‌వాడీలు అక్కడే భోజనం చేశారు. గుంటూరు నగరంలోని అంగన్‌వాడీలు పెద్ద సంఖ్యలో సెమ్మె శిబిరానికి వచ్చి నిరసన తెలియజేశారు. పలువురు అంగన్‌వాడీలు చంటి బిడ్డలతో సమ్మెలో పాల్గొన్నారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో భిక్షాటన నిర్వహించారు. బుధవారం వంటావార్పు చేపడగామని యూనియన్ పల్నాడు జిల్లా అధ్యక్షులు కెపి మెటిల్డాదేవి ప్రకటించారు. గుంటూరు కార్యక్రమంలో ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి పి.దీప్తి మనోజ మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీ సెంటర్లకు తాళాలు పగులగొట్టినా, ఎంత నిర్బంధం ప్రయోగించినా సమస్యలు పరిష్కారమయ్యే వరకూ సమ్మె కొనసాగిస్తామని, ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. యూనియన్ నగర నగర కార్యదర్శి టి.రాధ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.శ్రీనివాసరావు, పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు యు.గనిరాజు, ఐఎఫ్‌టియు న్యూ జిల్లా నాయకులు కె.కోటయ్య, మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి షేక్.సలీం తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు. ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. లేదంటే అన్ని సంఘాలు ప్రత్యక్ష కార్యచరణకు దిగుతాయని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నగర తూర్పు, పశ్చిమ ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, బి.ముత్యాలరావు, ప్రాజెక్ట్ అధ్యక్షురాలు చినవెంకాయమ్మ నాయకులు శ్యామలా, వేదవతి, గోళ్ల మెర్సి, బాజీబి, పద్మ పాల్గొన్నారు.

తమ సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సమ్మెను ఉధృతం చేస్తామని ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడించి కార్యాలయాల నిరసన కార్యక్రమాలు చేస్తామని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటూరు మల్లేశ్వరి హెచ్చరించారు. జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలో ధర్నా చౌక్ వద్ద అంగన్వాడీలు చేపట్టిన నిర్మాధిక సమ్మె మంగళవారం 8వ

▶ 2లో



5లో

దీక్ష శిబిరం వద్ద మాట్లాడుతున్న వి.వెంకటేశ్వర్లు

నేడు ఎమ్‌టిఎంసి వద్ద ధర్నాను జయప్రదం చేయండి

రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తల పిలుపు



8లో

కార్డులు అందిస్తున్న మంత్రి రజిని తదితరులు

పేదలకు మెరుగైన వైద్యం అందిస్తాం



పురస్కారాన్ని అందుకుంటున్న డాక్టర్ కెఐ వరప్రసాద్‌రెడ్డి

ఇక్కడి జ్ఞానం దేశం కోసమే ఉపయోగపడాలి

శాంతా బయోటెక్ వ్యవస్థాపకులు డాక్టర్ కెఐ వరప్రసాద్‌రెడ్డి

ప్రతిభా పురస్కారాన్ని ప్రదానం చేసిన వర్సిటీ

ప్రజాశక్తి - ఎఎన్‌యు

శాంతా బయోటెక్నిక్స్ వ్యవస్థాపకులు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కెఐ.వరప్రసాద్‌రెడ్డికి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం విశిష్ట ప్రతిభ పురస్కారం ప్రదానం చేసింది. మంగళవారం వర్సిటీలోని డైక్‌మెన్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమానికి వీసీ పి.రాజశేఖర్ అధ్యక్షత వహించారు. పురస్కార గ్రహీత డాక్టర్ వరప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ శాంతా బయోటెక్నిక్స్

▶ 2లో



మాట్లాడుతున్న పాశం రామారావు

ప్రభుత్వం స్పందించకుంటే ప్రత్యక్ష పోరాటం

సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు

ప్రజాశక్తి-గుంటూరు

అంగన్‌వాడీల సమ్మెపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించకుంటే అన్ని పార్టీలు, సంఘాలు కలిసి అవసరమైతే ప్రత్యక్ష పోరాటానికి సిద్ధమని సిపిఎం జిల్లా కార్యదర్శి హెచ్చరించారు. తక్షణమే యూనియన్లతో చర్చలు జరిపి, డిమాండ్లు నెరవేర్చాలని కోరారు. మంగళవారం బ్రాడీపేటలోని ఆ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో రామారావు మాట్లాడుతూ సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేకుండా సమ్మెను విచ్ఛిన్నం చేయాలని

▶ 2లో



పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో భిక్షాటన చేస్తున్న అంగన్వాడీలు, నాయకులు

తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ బదిలీ

ప్రజాశక్తి - తెనాలి : సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ బదిలీ అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం భారీగా ఐఎఎస్‌ల బదిలీలు చేపట్టిన క్రమంలో తెనాలి సబ్ కలెక్టర్‌గా పని చేస్తున్న గీతాంజలి శర్మను గ్రామ వార్డు సచివాలయాల అడిషనల్ డైరెక్టర్‌గా బదిలీ చేశారు. ఆమె స్థానంలో సబ్ కలెక్టర్‌గా ప్రకాష్‌జైన్‌ను నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. సాధారణ ఎన్నికలు సమీపించిన నేపథ్యంలో ఐఎఎస్‌ల బదిలీలు జరిగినట్లు తెలుస్తోంది.



వివరాలు వెల్లడిస్తున్న డాక్టర్ అనిరుధ్ ఫణి భార్గవ్

శ్రీ రాఘవేంద్ర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అరుదైన శస్త్రచికిత్స విజయవంతం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : హైదరాబాద్, విజయవాడ, గుంటూరు వంటి మహా నగరాల్లో జరిగే అరుదైన శస్త్ర చికిత్సను తమ హాస్పిటల్‌లో విజయవంతంగా నిర్వహించామని పల్నాడు జిల్లాలో మొట్ట మొదటి సారిగా ఇటువంటి శస్త్ర చికిత్స చేశామని శ్రీ రాఘవేంద్ర మల్టీ స్పెషాలిటి హాస్పిటల్ అధినేత డాక్టర్ కనకగిరి అనిరుద్ ఫణి భార్గవ్ అన్నారు. స్థానిక పల్నాడు రోడ్డులోని హాస్పటల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రమాదవశాత్తు జారిపడి తొంటి దెబ్బతిని పలుమార్లు శస్త్ర చికిత్సలు చేయించుకున్నా ఆపరేషన్ వికటించి కొన్నేళ్లుగా మంచానికే పరిమితమైన చిలకలూరిపేటకు చెందిన ఏడుకొండలు కుటుంబ సభ్యులు తమను సంప్రదించారని చెప్పారు. బాధితునికి 'టోటల్ హిప్ రీప్లేస్మెంట్ విత్ అసిటాబ్యులర్ కేజ్ రీకంస్ట్రక్షన్' శస్త్ర చికిత్స చేసి కొన్ని గంటల్లోనే నడిచేలా చేశామన్నారు. ఇటువంటి అరుదైన శస్త్ర చికిత్సను ఆరోగ్యశ్రీ ద్వారా బాధితునికి పూర్తి ఉచితంగా చేసినట్లు వివరించారు. కొన్ని గంటల పాటు నిర్వహించిన శస్త్ర చికిత్సలో భాగస్వామ్యం అయిన తన వైద్య బృందానికి డాక్టర్ అనిరుధ్ ఫణి భార్గవ్ కృతజ్ఞతలు తెలిపారు. తమ హాస్పిటల్‌లో స్త్రీల ప్రసూతి, సంతాన సాఫల్య వైద్య నిపుణురాలు డాక్టర్ సత్యకృష్ణ దీపిక దమ్మవళం ఆధ్వర్యంలో గర్భిణులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. వెన్నుముక, ఎముకలు కీళ్ల మార్పిడి, జనరల్ వైద్య సేవలు 24 గంటలు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ, అన్ని కంపెనీల హెల్త్ కార్డులపై వైద్య సేవలు అందించడంతో పాటు సాధారణ ప్రజలకు అందుబాటు ధరలతో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో జనరల్ వైద్య నిపుణులు డాక్టర్ విజయ్, ఫిజియోథెరపి నిపుణులు డాక్టర్ దిలిప్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయస్థాయి ఈత పోటీలకు ఎస్ఎస్ఎన్ కళాశాల విద్యార్థులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఏపీ సబ్ జూనియర్ అంతర్ జిల్లాల శీతాకాలపు ఆక్వాటిక్ స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్ 2023-24 పోటీలు ఈనెల 16, 17 తేదీల్లో స్థానిక పల్నాడు రోడ్డులోని ఎస్ఎస్ఎన్ కళాశాల క్రీడా ప్రాంగణంలోని స్విమ్మిగ్ పూల్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి జూనియర్ అండర్-17 ఈత పోటీల్లో ఎస్ఎస్ఎన్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సోము మల్లయ్య మంగళవారం తెలిపారు. తమ కళాశాలలో మొదటి ఏడాది బీకాం కంప్యూటర్స్ విద్యార్థి జగదీష్ 50,100, 200 మీటర్ల బటర్ ఫ్లై పోటీలో, 200 మీటర్ల ఫ్రీ స్టైల్ పోటీలలో బంగారు పతకాలు, 100 మీటర్ల ఫ్రీ స్టైల్ పోటీలో రజత పతకం సాధించినట్లు చెప్పారు. జూనియర్ ఇంటర్ విద్యార్థి వై.మధు కిషోర్ 50 మీటర్ల బటర్ ఫ్లై పోటీలో రజత పతకం, 100 మీటర్ల బటర్ ఫ్లై పోటీలో క్యాంస పతకం సాధించి ఈనెల 27 నుండి 29 వరకు కర్ణాటక రాష్ట్రం బెంగళూరు బసవనాగుడిలో జరిగే జాతీయ స్థాయి ఈతల పోటీలకు ఎంపికయ్యారని వివరించారు. వీరిని కళాశాల పాలకవర్గ అధ్యక్షులు కపలవాయి విజయ్ కుమార్, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మాజీ మున్సిపల్ ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా సత్కరించారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ ఎంఎస్ సుధీర్, పీడీ డాక్టర్ యక్కల మధుసూదనరావు, కోచ్ సురేష్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



పటిష్టంగా అట్రాసిటీ చట్టం అమలు

పల్నాడు జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో కలెక్టర్, ఎస్పీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కమిటీ సభ్యులకు పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి సూచించారు. జిల్లా విజిలెన్స్ అండ్ మొనిటిరింగ్ కమిటి సమావేశం నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించారు. కలెక్టర్, ఎస్పీ మాట్లాడుతూ అట్రాసిటీ చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా అవసరమైన పరిస్థితులో ఈ చట్టాన్ని వర్తింప జేసేలా సభ్యులు వారి పరిధిలో ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. పిఒఎ చట్టానికి సంబంధించి మూడేళ్లలో జిల్లాలో ఏయే ప్రాంతాల్లో కేసులు ఎక్కువ నమోదవుతున్నాయో ఆ ప్రాంతాలను మ్యాప్ చేసి, అ ప్రాంత ప్రజలలో ఈ చట్టం మీద అవగాహన కల్పించాలని, సుహృద్భావ వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. ఇందుకు రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం కృషి చేయాలన్నారు. ప్రతినెలా 4వ శనివారం ఆర్‌డిఓ, డిఎస్‌పి, పోలీస్ స్టేషన్ ఆఫీసర్, మండల స్థాయిలో పౌర హక్కుల దినోత్సవం జరపాలని ఆదేశించారు. కమిటీ సభ్యులకు చట్టంపై అవగాహన కోసం నిష్ణాతులతో శిక్షణిప్పించాలన్నారు. కోటప్పకొండలోని షాపింగ్ కాంప్లెక్స్‌లో గల షాపులను ఎస్సీలకూ కేటాయించాలని సభ్యులు కోరగా దీనిపై దేవాదాయ శాఖ సహాయ కమిషనర్‌కు నివేదికివ్వాలని ఆర్‌డిఒను కలెక్టర్ అదేశించారు. రెంటచింతల ప్రాంతంలోని పొలం విషయంలో జరుగుతున్న వివాదంపై మరియదాసు వివరాలు కోరగా విచారణ నివేదిక సిద్ధంగా ఉందని డీఎస్పీ చెప్పగా మరింత లోతుగా పరిశీలించి నివేదించాలని ఎస్పీ ఆదేశించారు. సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ డిడి ఓబుల నాయుడు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి

డిస్క్‌త్రోలో తిరుమల ఇంజినీరింగ్ విద్యార్థికి ప్రథమ బహుమతి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఈనెల 16, 17 తేదీల్లో కాకినాడ సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల సూరంపాలెం (జేఎన్టీయూ కాకినాడ యూనివర్సిటీ అనుబంధం)లో నిర్వహించిన అంతర్ కళాశాలలో అథ్లెటిక్స్ మీట్‌లో స్థానిక జొన్నలగడ్డ పరిధిలోని తిరుమల ఇంజినీరింగ్ కళాశాల ఐటి చివరి ఏడాది విద్యార్థి కొనతం మణికంఠ డిస్క్‌త్రో పోటీలలో ప్రథమ బహుమతి సాధించినట్లు కళాశాల డాక్టర్ వైవి నారాయణ మంగళవారం తెలిపారు. మణికంఠను ప్రిన్సిపల్, డైరెక్టర్, అధ్యాపకులు అభినందించారు.



మాసికలతో మమ..!

(మొదటి పేజీ తరువాయి)

కోట్ల పనులు ఆగిపోయినట్టు ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్ తెలిపారు. గుంటూరు తూర్పులో మరో రూ.40 కోట్లు, ప్రత్తిపాడు నియోజకవర్గం పరిధిలోని డివిజన్లలో దాదాపు రూ.20 కోట్ల వరకు పనులు పెండింగ్‌లో ఉన్నట్టు తెలిసింది. ప్రస్తుతం పనులు పూర్తయి బిల్లులు ప్రభుత్వానికి పంపిన కాంట్రాక్టర్లకు ఇంత వరకు క్లియర్ అవ్వలేదు. రూ.50 లక్షలు దాటితే సిఎఫ్ఎంస్ ద్వారా ప్రభుత్వానికి పంపుతున్నారు. రూ.50 లక్షల లోపు అయితే నేరుగా కార్పొరేషన్ నుంచి చెక్కులు ఇస్తున్నారు. రాజకీయ నేతల అండదండలు ఉన్న వారికి బిల్లులకు ముందే చెక్కులు రాయాలని కొంత మంది కమిషనర్‌పై వత్తిడి తెస్తున్నారు.

మొత్తంగా దాదాపు రూ.40 కోట్ల వరకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్టు సమాచారం. బిల్లులు రాకపోవడం వల్ల వార్డుల్లో పనులు జరగడం లేదని పలువురు కార్పొరేటర్లు చెప్పారు. రూ.50 లక్షలు దాటిన బిల్లులు సిఎఫ్ఎంఎస్‌కు పంపడానికి కాంట్రాక్టర్లు అంగీకరించడం లేదు. దీంతో కొన్ని పనులను ముక్కలు చేసి టెండర్లు పిలిచినా కమిషనర్ బిల్లులు ఇవ్వడం లేదని అధికార పార్టీ నాయకులే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. 2018-19లో చేపట్టిన పనులకు సంబంధించి అప్పటి టిడిపి ప్రభుత్వం ఎన్నికల ముందు దాఖలు చేసిన బిల్లులను పెండింగ్‌లో పెట్టింది. 2019 ఎన్నికల తరువాత ప్రభుత్వం మారడంతో బిల్లులు క్లియర్ కావడానికి దాదాపు రెండేళ్లు వేచిచూడాల్సి వచ్చింది.ఇప్పుడుకూడా ఎన్నికల ముందు పనులు చేసి ప్రభుత్వం నుంచి వచ్చే రెండు నెలల్లో బిల్లులు రాకపోతే కోడ్ వచ్చిన తరువాత చేసేది ఏమీలేదని మళ్లీ ఎంతకాలం వేచి ఉండాలో తెలియదని కాంట్రాక్టర్లు వాపోతున్నారు. అందువల్ల రానున్న రెండునెలల్లో పనులు పూర్తి చేసినా బిల్లులు వస్తాయో రావోననే అనుమానంతో చాలామంది కాంట్రాక్టర్లు పనులు చేపట్టేందుకు ముందుకు రావడంలేదు. దీంతో నగరపాలక సంస్థల్లోని వివిధ మార్గాల్లో తాత్కాలికంగా ప్యాచ్ వర్కులు చేసి సరిపెడుతున్నారు.

ప్రభుత్వం స్పందించకుంటే ప్రత్యక్ష పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

ప్రయత్నించటం సరికాదన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు సచివాలయ సిబ్బంది చేత పగలగొట్టించడం దారుణమన్నారు. తెలంగాణ కంటే 1000రూపాయలు అదనంగా ఇస్తామని జగన్మోహన్‌రెడ్డి తన పాదయాత్రలో చెప్పి, అధికారంలోకి వచ్చాక మాట తప్పారని విమర్శించారు. నాలుగున్నర సంవత్సరాలుగా అడిగి అడిగి విసిగిపోయిన అంగన్‌వాడీలు సమ్మెకు దిగారని, వారిపై సచివాలయ సిబ్బందిని, యానిమేటర్లను రెచ్చగొట్టడం సరికాదని అన్నారు. ఇలాంటి నియంతృత్వ విధానాలు అనుసరిస్తే ప్రజలు రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలకు పెంచాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సిపిఎం నగర కార్యదర్శి కె.నళినీకాంత్ మాట్లాడుతూ అంగన్‌వాడీలవి గొంతెమ్మ కోర్కెలు కాదని, వాగ్దానాలే అమలు చేయాలంటున్నారని అన్నారు. కార్మికవర్గాన్ని, స్కీమ్ వర్కర్లకు అణచివేయాలని ప్రయత్నిస్తే తగిన గుణం తప్పదని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు బి.శ్రీనివాసరావు, కె.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఇక్కడి జ్ఞానం దేశం కోసమే ఉపయోగపడాలి

(మొదటి పేజీ తరువాయి)

ద్వారా అనేక రకాల సమాజ సేవలు అందిస్తున్నామన్నారు. ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా వంటి మహమ్మారిని తట్టుకునే ఔషధాలను తమ సంస్థలో తయారు చేసినట్లు చెప్పారు. ప్రపంచీకరణలో ప్రతిదీ వ్యాపారంగా మారిందని, వాటిని అందిపుచ్చుకునే క్రమంలో అనేక సంస్థలు పుట్టుకొస్తున్నాయని అన్నారు. నేటి యువత ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలో ఏ మూలన రాణించాలన్నా ప్రతి ఒక్కరిలో నూతన ఆవిష్కరణలు చేసేందుకు కొత్త ఆలోచనలు రావాలన్నారు. భారతదేశ సంపద యువత అని, ఆ యువత నేడు విదేశాలకు వలస వెళ్లి అక్కడ వారి జ్ఞానాన్ని చిన్నచిన్న ఉద్యోగాలతో ఆయా దేశాల్లో తక్కువ కేడర్ హోదాల్లో విధులు నిర్వహిస్తూ వారికున్న జ్ఞానాన్ని తక్కువ అంచనా వేసుకుంటున్నారని వివరించారు. ఇక్కడ జ్ఞానాన్ని సంపాదించి ఈ దేశ అభ్యున్నతికి తోడ్పాటున అందించాల్సిన అవసరం ఉందన్నారు. యువత మేల్కొని దేశ అభ్యున్నతి వైపు దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. వీసీ మాట్లాడుతూ శాంతా బయోటెక్ సంస్థకు ప్రత్యేక గుర్తింపు ప్రపంచవ్యాప్తంగా ఉందన్నారు. కరోనా మహమ్మారి సమయంలో ఈ సంస్థ చేసిన కషి ప్రపంచం మొత్తం భారతదేశానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెట్టిందని అభినందించారు. విద్యార్థులు ఇటువంటి వారిని ఆదర్శంగా తీసుకొని తమ జీవితాలను ఉన్నత శిఖరాల వైపు పయనింప చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణ, సైన్సు, ఇంజినీరింగ్, ఆర్కిటెక్చర్ కళాశాలల ప్రిన్సిపల్స్ ప్రొఫెసర్ కె.గంగాధరరావు, ప్రొఫెసర్ పి.సిద్దయ్య, ప్రొఫెసర్ ఇ.శ్రీనివాసరెడ్డి, ఒఎస్‌డి ప్రొఫెసర్ కె.సునీత పాల్గొన్నారు. డిపార్ట్మెంట్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్, డాన్స్, మ్యూజిక్ విభాగాలు ప్రత్యేక ప్రదర్శనలిచ్చాయి.

అంగన్‌వాడీల పోరాటం ఉధృతం

(మొదటి పేజీ తరువాయి)

రోజుకు చేరుకుంది. మల్లీశ్వరి మాట్లాడుతూ అధికారులు అంగన్వాడీ సెంటర్ల తాళాలు పగలగొట్టి సెంటర్లు తెరిచినా చిన్నారులను పంపించేందుకు తల్లిదండ్రులు సుముఖత వ్యక్తం చేయడం లేదన్నారు. అంగన్వాడీ సిబ్బంది లేనిదే తమ పిల్లలను పంపమంటూ తల్లిదండ్రులు అధికారులకు తెగేసి చెబుతున్నారని, గర్భిణీలు బాలింతలు సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి మాట్లాడుతూ అంగన్వాడీల సమ్మెకు మద్దతు పెరుగుతోందన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అంగన్వాడీలపై బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. ఈ ధోరణి మానుకొని సమస్యలు పరిష్కారంపై దృష్టి పెట్టాలని కోరారు. ఎంఆర్‌పిఎస్ నరసరావుపేట నియోజకవర్గ అధ్యక్షులు సిహెచ్ మీరయ్య మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి చేసే పోరాటాలకు స్ఫూర్తినిచ్చేలా అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మె సాగుతోందన్నారు. ప్రభుత్వ నిర్బంధాలకు బెదిరింపులకు లెక్కచేయకుండా సమ్మె కొనసాగించడం అభినందనీయమని, పోరాటానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని చెప్పారు. అనంతరం పట్టణంలోని ప్రధాన కూడళ్లలో అంగన్వాడీలు బృందాలుగా ఏర్పడి భిక్షాటన చేపట్టారు. సిఐటియు నాయకులు షేక్. సిలార్ మసూద్, ఆంజనేయ నాయక్, నిర్మల కవిత, ఎఐటియుసి నాయకులు హెల్డా ఫ్లారిన్స్, శోభారాణి, కె.రాంబాబు, రంగయ్య పాల్గొన్నారు.



బిడ్డకు అన్నం పెడుతున్న అంగన్‌వాడీ, నరసరావుపేటలో మాట్లాడుతున్న జి.మల్లీశ్వరి




చేబ్రోలులో మాట్లాడుతున్న వై నేతాజీ


కొల్లిపర సమ్మె శిబిరం వద్ద అంగన్వాడీల వంటావార్పు


ఫిరంగిపురం సమ్మె శిబిరంలో సంకెళ్లతో నిరసన


కాకుమానులో మాట్లాడుతున్న బి లక్ష్మణరావు

8వ రోజుకు అంగన్వాడీల సమ్మె పోరు

శిబిరం దగ్గరే వంటావార్పు - మోకాళ్లపై నిలబడి, చేతికి సంకెళ్లతో నిరసన

ప్రజాశక్తి - చేబ్రోలు

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జరుగుతున్న సమ్మె మంగళవారం 8వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా చేబ్రోలులో సమ్మె శిబిరాన్ని అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఏవియన్ కుమారి, జిల్లా గౌరవ అధ్యక్షులు వై నేతాజీ సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎవిఎస్ కుమారి మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం తాళాలు పగలగొట్టి తమాషా చూసిందే తప్ప సమస్య పరిష్కారానికి కృషి చేయకపోవడం బాధాకరమని అన్నారు. అంగన్వాడీలు చేసే పని నాలుగు డిపార్టుమెంట్లు ఉపయోగించి అనవసరపు ఖర్చు చేస్తూ అంగన్వాడీల పోరాటాన్ని అణిచివేయాలని చూడటం దుర్మార్గమని అన్నారు. వై నేతాజీ మాట్లాడుతు పెయిడ్ ఆర్టిస్టులను ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వం విష ప్రచారం చేస్తుందని అన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేవలం రూ.1000 పెంచి, రూ.7000 పెంచినట్టు ప్రచారం చేయడం సరికాదని అన్నారు. అంగన్వాడి సెంటర్ల నిర్వహణకు డబ్బులు చెల్లించలేని రాష్ట్ర ప్రభుత్వం , సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి కొంతమందిని వంట వండడానికి పురమాయించి వారికి రూ.250 ఇస్తామని చెప్పటం ఎంతవరకు సమంజసమో రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించాలని కోరారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి దృష్టి పెట్టారని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ, మండల కార్యదర్శి సిహెచ్ హనుమంతరావు, అంగన్వాడి యూనియన్ మండల కార్యదర్శి రత్న మంజుల, కోశాధికారి పద్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ శేష కుమారి, మంజూష, పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి విఎస్సార్ కళాశాల ఎదురుగా అంగన్వాడీలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు సిఐటియు పూర్తి మద్దతు తెలిపింది. అంగన్వాడి వర్కర్లు, ఆయాలు శిబిరం వద్దే వంటావార్పు నిర్వహించారు. సిఐటియు జిల్లా నాయకులు కొల్లిపర బాబుప్రసాద్ మాట్లాడుతూ అంగన్వాడీలను ప్రభుత్వంతో చర్చించే విధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో సిఐటియు తెనాలి నాయకులు హుస్సేన్ వలి, అంగన్వాడీ సంఘ నాయకులు ఎవిఎన్ కుమారి, పావని, ఎలిజిబెత్, విజయకుమారి, రంగపుష్ప, అరుణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి తహశీల్దార్ కార్యాలయం ముందు అంగన్‌వాడీలు తమ సమస్యలు పరిష్కరించాలని మోకాళ్ల మీద నిలబడి తన నిరసన తెలిపారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టడాన్ని నిలుపుదల చేయాలని కోరారు. యూనియన్ గౌరవాధ్యక్షులు వేముల దుర్గారావు, తాడేపల్లి పట్టణ ఆటో వర్కర్స్ అండ్ ఓనర్స్ యూనియన్ నాయకులు వి.శ్రీను పాల్గొన్నారు.

ప్రజాశక్తి -మేడికొండూరు

మేడికొండూరులో అంగన్వాడీల సమ్మెకు సిపిఐ తాడికొండ నియోజకవర్గం సమన్వయకర్త ముప్పాళ్ళ శివశంకరరావు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో శంకర్రావు, ఎస్ఎం భాష, బొట్ల రామకృష్ణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి- పెదకాకాని రూరల్

అంగన్వాడిల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేని యెడల ఆందోళన త్రీవతరం చేస్తామని సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ అన్నారు. పెదకాకాని సెంటర్లో అంగన్వాడీలు ధర్నా 8వ,రోజుకు చేరింది. కార్యక్రమంలో అంగన్వాడీలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- తాడికొండ

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తాడికొండ పోలీస్ స్టేషన్ వద్ద అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు చేస్తున్న దీక్ష మంగళవారానికి ఎనిమిదవ రోజుకు చేరింది.ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్ శిబిరాన్ని సందర్శించి అంగన్వాడీలకు మద్దతు తెలిపారు. ప్రభుత్వం నిరంకుశ వైఖరి విడనాడి అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎడ్లపల్లి గాంధీ రామ్మోహన్రావు రైతు సంఘం నాయకులు చింతల భాస్కరరావు కే పూర్ణచంద్రరావు ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు కే జగన్ టిడిపి నాయకులు జానీ బేగం షేక్ రిజ్వానా పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వట్టిచెరుకూరు

వట్టిచెరుకూరు మండలంలో అంగన్వాడీల సమ్మె శిబిరము లో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై నేతాజీ, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏవియన్ కుమారి, ప్రత్తిపాడు ప్రాజెక్టు కార్యదర్శి ఏ పద్మ, వట్టిచెరుకూరు మండల కార్యదర్శి నవరత్నమణి ప్రసంగించారు.

ప్రజాశక్తి- కాకుమాను

అంగన్వాడీ నిరవధిక సమ్మె శిబిరము లో సిఐటియు జిల్లా కార్యదర్శి బి లక్ష్మణరావు, ప్రత్తిపాడు ప్రాజెక్టు అధ్యక్షురాలు ప్రేమలత, నాయకులు శశికళ ,ఝాన్సీ తదితరులు ప్రసంగించారు. అంగన్వాడీలకు టిడిపి, జనసేన నాయకులు మద్దతు తెలిపారు

ప్రజాశక్తి - కొల్లిపర

మండల కేంద్రమైన కొల్లిపరలో అంగన్వాడీలు హెల్పర్సు తమ న్యాయమైన కోరికలు నెరవేర్చుకోవాలని చేస్తున్న సమ్మె 8 రోజు చేరింది. 8వ రోజు వినూత్న రీతిలో వంటా వార్పు కార్యక్రమం నిర్వహించి తమ నిరసన తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీల మండల అధ్యక్షురాలు నిర్మల జ్యోతి, ఆదిలక్ష్మి, శ్రీలక్ష్మి దీప్తి ,మాధవి సంతోష్ కుమారి అంగన్వాడీలు పాల్గొన్నారు

ప్రజాశక్తి పొన్నూరు రూరల్

పొన్నూరు పట్టాణం తాసిల్దార్ కార్యాలయం వద్ద సమ్మె శిబిరంలో నాయకులు నిమ్మకూరి రమేష్ ప్రసంగించారు.

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని ప్రాంతం తుళ్లూరులో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు భిక్షాటన చేశారు.స్థానిక బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఉన్న సమ్మె శిబిరం దగ్గర నుంచి భిక్షాటన ప్రారంభించారు. సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం భాగ్య రాజు మాట్లాడుతూ వారం రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీల పట్ల ప్రభుత్వం సానుకూల దక్పథంతో వ్యవహరించాలని,సమస్యను జటిలం చేయవద్దని కోరారు.

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ప్రత్తిపాడు మండల కేంద్రంలో అంగన్వాడీ నిరవధిక సమ్మె శిబిరము లో 8వ రోజు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై నేతాజీ, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏవియన్ కుమారి పాల్గొని ప్రసంగించారు.

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

పెదనందిపాడు అంగన్వాడీల సమ్మెకు గుంటూరు ఉమ్మడి జిల్లాల సర్పంచుల సంఘ అధ్యక్షులు కల్లూరి శ్రీనివాస రావు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కందుల శ్రీనివాసరావు అంగనవాడీల పెదనందిపాడు మండల సంఘ అధ్యక్షులు శివపార్వతి కార్యదర్శి శ్రీదేవి మండలంలోని పలు గ్రామాల నుంచి విచ్చేసిన అంగన్వాడీలు ఆయాలు పాల్గొన్నారు

ప్రజాశక్తి - మంగళగిరి

రాష్ట్రంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం అంగన్వాడీల ఉద్యమాన్ని బెదిరింపులతో ఆపడానికి ప్రయత్నిస్తుందని ఉద్యమాలను బెదిరింపులతో ఆపలేరని రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జొన్న శివశంకరరావు అన్నారు. అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీ యూనియన్ల ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మెకు మంగళవారం మద్దతు తెలియజేశారు. అంబేద్కర్ సెంటర్లో ఉన్న సమ్మె శిబిరాన్ని సందర్శించారు. అంగన్వాడీలకు వేతనాలు వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు రాజధాని నాయకులు ఎం రవి, తాడేపల్లి మండలం రూరల్ సిపిఎం కార్యదర్శి డి వెంకట్ రెడ్డి, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ఎస్ చెంగయ్య, సిఐటియు మంగళగిరి పట్టణ కార్యదర్శి వై కమలాకర్, డివైఎఫ్ఐ నాయకులు ఎస్ గణేష్, ఎం బాలాజీ తదితరులు పాల్గొన్నారు.


తుళ్లూరులో బిక్షాటన


మేడికొండూరులో


పెదకాకానిలో


పొన్నూరులో


తాడికొండలో మాట్లాడుతున్న కంచుమాటి అజయ్‌కుమార్


తెనాలిలో వంటావార్పు



తాడేపల్లి సమ్మె శిబిరంలో మోకాళ్లపై నిలబడి నిరసన


మంగళగిరి సమ్మె శిబిరంలో మాట్లాడుతున్న జొన్నా శివశంకరరావు


వట్టిచెరుకూరులో

నిర్లక్ష్య ఫలితాన్ని ప్రభుత్వం చవిచూడక తప్పదు

అంగన్వాడీల హెచ్చరిక - 8వ రోజుకు నిరవధిక సమ్మె - శిబిరాల వద్దే వంటావార్పు - పలుచోట్ల భిక్షాటనతో నిరసన


పిడుగురాళ్ల


యడ్లపాడు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

తమ సమస్యల పరిష్కారంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వం ఆ ఫలితాన్ని త్వరలోనే చవిచూస్తుందని అంగన్వాడీలు హెచ్చరించారు. 8 రోజులగా చేస్తున్న సమ్మెలో భాగంగా మంగళవారం సమ్మె శిబిరాల వద్దే వాంటావార్పు చేపట్టారు. పలుచోట్ల భిక్షాటన చేశారు. ఇందులో భాగంగా పిడుగురాళ్లలోని బంగ్లా సెంటర్ వద్ద వంటావార్పులో సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ గత ఎనిమిది రోజులుగా అంగన్వాడీల రోడ్డెక్కి నిరసన తెలియజేస్తుంటే సిఎం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, నియంతాల వ్యవహరిస్తూ కేంద్రాల తాళాలు పగలగొట్టిస్తున్నారని మండిపడ్డారు. ఇదే తీరు కొనసాగితే సమ్మె మరిత ఉధృతం అవుతుందని హెచ్చరించారు. సమ్మెకు ఎఐటియుసి నాయకులు జె.కృష్ణ నాయక్, భారత్ బచావో జిల్లా కన్వీనర్ కోలా నవజ్యోతి, వివిధ ప్రజా సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. సిఐటియు మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు షేక్ హజ్రా, డి.శాంతమణి, శివరంజని, సుజాత, వెంకటరమణ, సువర్ణరాణి, శోభారాణి, జయశ్రీ, శివకుమారి, కవిత, భవాని, రమిజిను, స్వప్న పాల్గొన్నారు.

ప్రజాశక్తి - యడ్లపాడు

మండల కేంద్రమైన యడ్లపాడులో నిరసన ప్రదర్శన చేశారు. అనంతరం వంటావార్పు చేపట్టారు. వీరికి మద్దతుగా కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ మాట్లాడారు. బాలింతలకు, గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందిస్తూ పిల్లలను ఆలనాపాలనా చూసే అంగన్‌వాడీల సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలన్నారు. కనీస వేతనం, గ్రాట్యుటీ అమలుతోపాటు తలకు మించిన భారంగా మారిన యాప్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పనిభారం పెంచగా స్థానిక రాజకీయ నాయకులు కక్షపూరిత చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక సురేష్ మహల్ సమీపంలో ఏర్పాటుచేసిన సమ్మె శిబిరం వద్దకు అంగన్వాడి వర్కర్లు హెల్పర్లు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.హనుమంత్‌రెడ్డి, కె.శివరామకృష్ణ, మదార్ వలి, రైతు సంఘం నాయకులు ముని వెంకటేశ్వర్లు, ఐద్వా నాయకులు నాసర్ బి, యుటిఎఫ్ మాజీ నాయకులు నాగేంద్ర మాస్టర్లు మద్దతు తెలిపారు. అనంతరం దీక్ష శిబిరం వద్ద నుండి అంగన్వాడీలు భిక్షాటన చేపట్టారు. నరసరావుపేట రోడ్డులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి వినూత్న రీతిలో భిక్షాటన చేశారు. నరసరావుపేట రోడ్డు నుండి శివయ్య స్తూపం సెంటర్, ఆర్టీసీ బస్టాండ్, సురేష్ మహల్ రోడ్డు వరకు వివిధ వ్యాపార సంస్థల దుకాణాలు, కూరగాయలు పండ్లు బడ్డీ కోట్లు లాంటి చిరు వ్యాపారులను, ప్రజల వద్ద భిక్షాటన చేశారు. ఆర్టీసీ బస్టాండ్‌లో బస్సులోని ప్రయాణికులు సైతం తమకు సాయం చేసి అంగన్వాడీలకు మద్దతుగా నిలవాలని కోరారు. వినుకొండ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని శావల్యాపురం, నూజెండ్ల, వినుకొండ, వినుకొండ టౌన్ మొత్తం 234 అంగన్వాడి కేంద్రాలు ఉండగా కార్యకర్తలు ఆయాలు అందరూ సమ్మెలో పాల్గొన్నారు. బిక్షాటనలో సుమారు 300 మందికి పైగా పాల్గొన్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద 20 నిమిషాల పాటు అంగన్వాడీలు మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. హనుమంత్ రెడ్డి, అంగన్వాడి యూనియన్ జిల్లా కోశాధికారి ప్రసన్న, ఎఐటియుసి హెల్పర్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సారమ్మ మాట్లాడుతూ అంగన్వాడీలు సమ్మెలో ఉంటే రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సచివాలయ పంచాయతీ మున్సిపాలిటీ సిబ్బందితో అంగన్వాడీ కేంద్రాలను తాళాలు పగలగొట్టించడం అన్యాయమన్నారు. న్యాయపోరాటం చేస్తున్న అంగన్వాడీలను ప్రభుత్వం బెదిరించాలని కొనుక్కోవడం దుర్మార్గం అన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యువిటి అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.ఐదు లక్షలకు పెంచాలని, జీతంలో సగం పెన్షన్ ఇవ్వాలని, సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలని, వంట గ్యాసును ప్రభుత్వమే నేరుగా సెంటర్లకు సరఫరా చేయాలని, హెల్పర్ల ప్రమోషన్ల నిబంధనలు రూపొందించాలని కోరారు. సర్వీస్‌లో ఉండి మృతి చెందిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో నాయకులు షేక్ మున్ని, ఉమా శంకరి, నాగజ్యోతి, గాయత్రి, నిర్మల, శ్రీదేవి, కష్ణకుమారి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చిలకలూరిపేట

స్థానిక పండరీపురంలోని సిఐటియు కార్యాలయం నుంచి ఎన్ఆర్‌టి సెంటర్ వరకు ర్యాలీ, అనంతరం వంటావార్పు చేపట్టారు. యూనియన్ సెక్టార్ డివిజన్ అధ్యక్షులు జి..సావిత్రి, సిఐటియు మండల కన్వీనర్ పి.వెంకటేశ్వర్లు మాట్లాడారు. సమస్యలను పరిష్కరించకుంటే గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. ఎ.పద్మ, పార్వతి పాల్గొన్నారు. జన విజ్ఞాన వేదిక నాయకులు టి.ప్రతాపరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎస్.లూథర్, రిక్షా వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు బి.కోటా నాయక్, ఐద్వా పట్టణ కార్యదర్శి పి.భారతి, ఎఐటియుసి నాయకులు పి.రామారావు, అఖిల భారత మహిళా సమాఖ్య కార్యదర్శి చేరుకుపల్లి విజయ నిర్మల మద్దతు ప్రకటించారు.

ప్రజాశక్తి - మాచర్ల

అంగన్వాడీల సమ్మెకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి మద్దతు తెలిపారు. సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం జాగు చేయటం సరికాదన్నారు. అతి తక్కువ వేతనాలతో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న అంగన్‌వాడీలకు రూ.26 వేలు, హెల్పర్స్‌కు రూ.18వేలు ఇవ్వాలన్నారు. పెండింగ్‌లో ఉన్న సెంటర్ల అద్దెలు, 2017 టిఎ బిల్లులు ఇతర బకాయిలు వెంటనే ఇవ్వాలని కోరారు. అనంతరం అంగన్‌వాడీలు రహదారిపై వంటావార్పు చేపట్టారు. నాయకులు ఉషారాణి, ఇందిరా, కె.పద్మావతి, కోటేశ్వరి, సుందరలీల, రుక్మిణి, మహలక్ష్మి, శివపార్వతీ, జిజి భాయ్, రహేనా, చంద్రకళ, లీలావతి, వెంకటరమణ, నాగలక్ష్మీ, రాధ, హైమవతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - నాదెండ్ల

తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. నాయకులు కె.రమాదేవి, సిహెచ్ మాధవి, విజయలక్ష్మి, వెంకాయమ్మ, అంజలి, సామ్రాజ్యం, శిరీష పాల్గొన్నారు. ఇదిలా ఉండగా సెంటర్ల తాళాలు పగలగొడుతున్న వారిపై కేసు నమోదు చేయాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

ప్రజాశక్తి - అమరావతి

తహశీల్దార్ కార్యాలయం వద్ద సమ్మె శిబిరం కొనసాగుతోంది. ఎఐటిసియుసి నాయకులు ఎం.శ్రీనివాసరావు మద్దతు తెలిపారు. సిఐటియు మండల కార్యదర్శి బి.సూరిబాబు మాట్లాడుతూ 8 రోజుల నుంచి శిబిరాల్లో పాల్గొంటున్న ఈరోజు ఆయా స్పృహ తప్పి కోల్పోయిందని, అనేక మందికి షుగర్లు బీపీలు పలసపడిపోతున్నాయని చెప్పారు. ప్రభుత్వం మొండివైఖరి వీడి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం వంటావార్పు చేపట్టారు. సయ్యద్ మోదిన్ వలీ, రఫీ, డాక్టర్ షరీఫ్ పాల్గొన్నారు. అంగన్వాడీలకు ఈ సందర్భంగా వైద్య పరీక్షలు చేశారు.

ప్రజాశక్తి - క్రోసూరు

మండల కేంద్రమైన క్రోసూరులో వంటావార్పు చేపట్టారు. వీరికి మద్దతుగా కౌలురైతు సంఘం మండల కార్యదర్శి టి.హనుమంతరావు మాట్లాడారు. ప్రభుత్వం బలవంతంగా అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టిస్తుంటే మరొకప్రక్క మంత్రి బొత్స సత్యనారాయణ ఆ విషయాన్ని సీరియస్‌గా ఆలోచించాల్సిన అవసరం లేదని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఇలా వ్యవహరించలేదని విమర్శించారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి

సచివాలయం సిబ్బంది అంగన్వాడీ కేంద్రాల తాళాలను పగలగొట్టి తెరవడం సరికాదని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటూరు మల్లేశ్వరి అన్నారు అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టిన సచివాలయ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక పట్టణ సీఐ ప్రభాకర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సత్తెనపల్లి ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు గుజ్జర్లపూడి సుజాత, ఎస్.అహల్య, చాముండేశ్వరి, ధనలక్ష్మి, ఆశ జ్యోతి, ఐద్వా పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి రజిని, రాష్ట్ర కమిటీ సభ్యులు గద్దె ఉమశ్రీ, డివైఎఫ్ఐ నాయకులు జడ రాజ్‌కుమార్, రైతు సంఘం మండల అధ్యక్షులు మక్కపాటి నరసింహారావు, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు పొట్టి సూర్యప్రకాశరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు డి.అమూల్య, చేనేత కార్మిక సంఘం నాయకులు అనంత వెంకట్ నారాయణ పాల్గొన్నారు.


వినుకొండ


క్రోసూరు


సత్తెనపల్లి


అమరావతిలో వైద్య పరీక్షలు


వినుకొండ చిన్నారి భిక్షాటన


మాచర్ల


నాదెండ్ల


చిలకలూరిపేట


అమరావతి

నేడు ఎమ్‌టిఎంసి వద్ద ధర్నాను జయప్రదం చేయండి

మంగళగిరి దీక్షా శిబిరం వద్ద రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తల పిలుపు

ఇళ్లపట్టాలివ్వకుంటే ఆందోళన ఉధృతం - 4వ రోజు దీక్షలను ప్రారంభించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో వివిధ రకాల ప్రభుత్వ భూముల్లో అనేక సంవత్సరాలుగా ఇళ్లు వేసుకుని నివాసముంటున్న పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చేంతవరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని పలువురు వక్తలు అన్నారు. 20వ తేదీన ఎంటిఎంసి వద్ద ఉదయం 10 గంటలకు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం రిలే నిరాహార దీక్ష శిబిరం వద్ద మంగళవారం జరిగింది. సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చంగయ్య అధ్యక్షతన సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా అనేక ప్రాంతాల్లో దాదాపు 22వేలమంది పేదలు ఇళ్లు నిర్మించుకున్నారని, వారికి ప్రభుత్వం వెంటనే ఇళ్ల పట్టాలు ఇవ్వాలని అన్నారు. పైసా ఖర్చు లేకుండా పట్టాలు ఇవ్వవచ్చున్నారు. 22 వేల కుటుంబాలకు పట్టాలు ఇవ్వాల్సి ఉందని అన్నారు. పాలక పార్టీలు అధికారంలో ఉన్నప్పుడల్లా పట్టాలు ఇస్తామని చెబుతున్నారు గాని ఇవ్వడం లేదని విమర్శించారు. ప్రభుత్వం పైసా ఖర్చు లేకుండా ఇళ్ల పట్టా ఇవ్వవచ్చునని అన్నారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ మంగళగిరి ప్రాంతంలో వామపక్షాల ఆధ్వర్యంలో అనే కాలనీలు ఏర్పడ్డాయని అన్నారు. ఈ కాలనీ లో నివాసం ఉంటున్న పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వడంలో పాలక పార్టీలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు స్థలం ఇచ్చి నిర్మాణానికి రూ. 7 లక్షలు మంజూరు చేయాలని అన్నారు. టిడిపి నాయకులు గోవాడ దుర్గారావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం పేదల పక్షాన లేదని విమర్శించారు.టిడిపి నాయకులు వాకా మాధవరావు


రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న పాశం రామారావు

మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వస్తే లోకేష్ ద్వారా 20 వేల మందికి ఇళ్ల పట్టాలు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. జనసేన నాయకులు బి నాగేశ్వరరావు మాట్లాడుతూ కమ్యూనిస్టుల ఆందోళనకు మద్దతు తెలియజేస్తున్నామని అన్నారు. రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జొన్న శివశంకరరావు మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి అభ్యంతరం లేని భూములో నివాసం ఉంటున్న పేదలకు రిజిస్ట్రేషన్ చేసి ఇస్తామని చెప్పి జిఓ ఇచ్చినప్పటికీ అమలు చేయడం లేదని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈమని అప్పారావు మాట్లాడుతూ కార్పొరేట్లకు అడవుల సైతం రాసిస్తున్నారని విమర్శించారు. పేదలకు పట్టాలు ఇవ్వడానికి మాత్రం ప్రభుత్వం ముందుకు రావడం లేదని విమర్శించారు. కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి నాగ మల్లేశ్వరరావు మాట్లాడుతూ దుగ్గిరాల మండలంలో అనేక గ్రామాల్లో డీ పట్టాలు ఇచ్చారని, వారికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ మాట్లాడుతూ ధర్నాకు చేనేత కార్మికులు మద్దతు తెలియజేస్తున్నామని తెలిపారు. ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎంఎ చిష్టి మాట్లాడుతూ మైనార్టీ లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో ఇళ్ల పట్టాల సాధనకై జరిగే పోరాటంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం చేస్తామని చెబుతూ కాలయాపన చేస్తున్నారని అన్నారు. సిపిఎం తాడేపల్లి పట్టణ కార్యదర్శి బి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తాడేపల్లి పట్టణంలో వివిధ కాలనీలో ఇల్లు వేసుకుని నివాసం ఉంటున్న వారికి పట్టాలు ఇవ్వాలని అన్నారు. పట్టాల సాధనకై జరిగే ధర్నాకి తాడేపల్లి ప్రాంతం నుండి పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపిచ్చారు. దుగ్గిరాల మండలం సిపిఎం కార్యదర్శి జెట్టి బాలరాజు మాట్లాడుతూ దుగ్గిరాల మండలంలో పేదలకు పట్టాలివ్వాలన్నారు. కార్యక్రమ ంలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం రవి, పట్టణ కార్యదర్శి వై కమలాకర్, జనసేన పార్టీ నాయకులు కే సుందరయ్య, సిపిఐ నాయకులు జాలాది జాన్ బాబు, సిపిఎం తాడేపల్లి మండల రూరల్ కార్యదర్శి డి వెంకట్ రెడ్డి, రైతు సంఘం నాయకులు ఏ సామి రెడ్డి, చేనేత కార్మిక సంఘం నాయకులు డి రామారావు పాల్గొన్నారు.


దుర్గారావు


మాధవరావు

ధర్నాను జయప్రదం చేయాలని ప్రచారం

20వ తేదీన వివిధ రకాల ప్రభుత్వ భూముల్లో ఇల్లు వేసుకుని నివాసం ఉంటున్న పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ పట్టణంలోని రత్నాలు చెరువులో సిపిఎం సీనియర్ నాయకులు పి బాలకృష్ణ, నాయకులు ఎం చంద్ర, జై భార్గవి తదితరులు కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం నిర్వహించారు.


తిరుపతయ్య


జె బాలరాజు


వెంకటేశ్వరరావు


జెవి రాఘవులు


ఎం ఎ చిష్టి


పి బాలకృష్ణ


నాగమల్లేశ్వరరావు


ఈమని అప్పారావు


జె శివశంకరరావు


నాగేశ్వరరావు

చట్ట ప్రకారం పేదలకు ఇళ్ల పట్టాలివ్వాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - మంగళగిరి : రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన రెవెన్యూ చట్ట ప్రకారం వివిధ రకాల భూముల్లో ఇల్లు వేసుకుని నివాసముంటున్న పేదలకు వెంటనే ప్రభుత్వం ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో ఇళ్ల పట్టాలు, ఇళ్ల స్థలాల సమస్యల పరిష్కారానికై సిపిఎం ఆధ్వర్యంలో ఎంటిఎంసి వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారం నాటికి నాలుగో రోజు చేరాయి. దీక్షా శిబిరాన్ని వెంకటేశ్వర్లు ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో ఇళ్లు లేని నిరుపేదలు 30 లక్షల మంది ఉన్నారని వారికి సొంతిల్లు


దీక్షలకు ప్రారంభిస్తున్న సిపిఎం నేత వి.వెంకటేశ్వర్లు

నిర్మించేస్తామని చెప్పి ప్రభుత్వం ఇంతవరకు ఇవ్వలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో ప్రకారం 100 గజాలు, 200 గజాలలో ఇల్లు వేసుకుని వివిధ రకాల భూముల్లో ఉంటున్న పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తామని చెప్పడం జరిగిందన్నారు. ఆ జీవో ప్రకారం ప్రభుత్వం ఇళ్ల పట్టా అయినా ఇవ్వాలి, లేదా ఇవ్వడం లేదని మూడు నెలల లోపు దరఖాస్తు చేసుకున్న వారికి ప్రభుత్వం సమాధానం చెప్పాలని అన్నారు.లేకుంటే లీగల్‌గా న్యాయపోరాటం చేస్తామని అన్నారు. అనంతపురం జిల్లాలో అదే విధంగా జరిగిందని అన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో వివిధ రకాల భూముల్లో ఇళ్లు వేసుకుని నివాసముంటున్న పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి ఎన్నికల్లోనూ రాజకీయ పార్టీలు పట్టాలు ఇస్తామని వాగ్దానం చేయడమే గాని అమలు చేయడం లేదని విమర్శించారు. కార్యక్రమానికి సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం రవి, ఎస్ ఎస్ చేంగయ్, సిపిఎం మంగళగిరి పట్టణ కార్యదర్శి వై కమలాకర్, తదితరులు ప్రసంగించారు.


వృద్ధులతో మాట్లాడుతున్న లీలావతి

వృద్ధాశ్రమాన్ని సందర్శించిన న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి.లీలావతి మంగళవారం గుంటూరులోని బసవపున్నయ్య వధాశ్రయాన్ని సందర్శించి, న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా లీలావతి వారికి అందుతున్న సదుపాయాల గురించి ఆరా తీసి సంతప్తి వ్యక్తం చేశారు. సీనియర్ సిటిజన్స్ యాక్ట్ గురించి, వారికి ఉన్న హక్కుల గురించి విపులంగా వివరించారు. అలాగే వధాశ్రయంలో ఎవరికైనా రేషన్ కార్డు, ఆధార్ కార్డు లేనట్లయితే న్యాయ సేవాధికార సంస్థ, గుంటూరు టోల్ ఫ్రీ నెంబర్ 9440901048కు గానీ, రాతపూర్వకంగా సంప్రదిస్తే జిల్లా అధికారులతో మాట్లాడి చట్ట పరిధిలో న్యాయ సహాయంను అందిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ గుంటూరు ప్యానెల్ లాయర్ కట్టా కాళిదాసు పాల్గొన్నారు.


కేక్‌ను కట్ చేస్తున్న తులసి ధర్మచరణ్

కంతాస్ సంజీవనిలో సెమీక్రిస్మస్

ప్రజాశక్తి-గుంటూరు

సర్వమత సారం ఒకటేనని వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్ అన్నారు. రామచంద్రపురం పరిధిలోని కంతాస్ సంజీవని సైకియాట్రిక్ హాస్పిటల్‌ల ఏర్పాటు చేసిన సెమీక్రిస్మస్ వేడుకల్లో తులసి ధర్మచరణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సెమీ క్రిస్మస్ కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. హాస్పిటల్ సిబ్బందికి క్రిస్మస్ కాకునుకలు, రోగులకు పండ్లు అందచేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ కంతా జగదీష్, డాక్టర్ సిహెచ్.లక్ష్మణ్, డాక్టర్ నాగరాజు, పి.చంద్రశేఖర్, కె.గణేష్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కళ్యాణ్‌రావు

మలినిలో ఓరియెంటేషన్ ప్రోగ్రామ్

ప్రజాశక్తి-గుంటూరు

పుల్లడిగుంటలోని మలినేని పెరుమాళ్లు ఫార్మసీ కాలేజిలో రెండోరోజు ఓరియెంటేషన్ కార్యక్రమంలో ఇండక్షన్ టు మెడికల్ యాస్పెక్ట్స్ టు ఫార్మసీ స్టూడెంట్స్ ప్రోగామ్‌ను ఎన్‌ఆర్‌ఐ మెడికల్ కాలేజి ప్రొఫెసర్ డాక్టర్ కళ్యాణ్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళ్లు మాట్లాడుతూ విద్యార్థులు మానసిక ఒత్తిడిలేని జీవన విధానాన్ని అలవాటు చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కాలేజి డైరెక్టర్ డాక్టర్ డి.శ్రీనివాసకుమార్, ప్రిన్సిపాల్ జి.సుధాకర్‌రావు, హెచ్ఒడి జి.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ఎగ్జిబిషన్‌లో శారదా నికేతన్ ప్రథమం

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు పశ్చిమ మండల స్థాయిలో జరిగిన సైన్స్ ఎగ్జిబిషన్‌లో స్థానిక బ్రాడీపేట లోని శారదా నికేతనం ఓరియంటల్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు ప్రదర్శించిన నమూనా ' ఉమెన్ ప్రొటెక్షన్' కు మొదటి బహుమతి వచ్చింది. నేటి ఆధునిక జీవనంలో స్త్రీలపై నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో స్త్రీల ఆత్మరక్షణకు స్టెన్‌గన్ అనేక పరికరం ఉపయోగించి తమను తాము రక్షించుకోవచ్చన్నారు. అలాగే ఇంటిలో ఒంటరిగా ఉండే స్త్రీలు, వృద్ధుల రక్షణకు లేజర్ లైట్ సెక్యూరిటీ అలారం సిస్టం ద్వారా రక్షణ పొందచ్చన్నారు. పి.ఉష గైడ్ ఉపాధ్యాయురాలుగా వ్యవహించారు. ఈనమూనాను 9వ తరగతి విద్యార్థినులు డి.సంజన, యం.ఆర్షియం బేగం రూపొందించారు. పాఠశాల మెచ్‌ఎం నర్రా ఉషాకుమారి ఈ సందర్భంగా ఆయా విద్యార్థులను అభినందించారు.



ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించిన నమూనా

ఏపీపీఎస్సీ గ్రూప్-2 పరీక్ష పై నేడు అవగాహన

ప్రజాశక్తి తెనాలి

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఉద్యోగార్థుల కోసం విడుదల చేసిన గ్రూప్ 2 ఉద్యోగాల పరీక్ష విధానంపై బుధవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు చుండూరు మండల జన విజ్ఞాన వేదిక నిర్వాహకులు కుర్రా శ్రీనివాసరావు, యుటిఎఫ్ బాపట్ల జిల్లా కార్యదర్శి కెవిఎస్ఎన్ కోటేశ్వరరావు చెప్పారు. స్థానిక కొత్తపేటలోని ఎన్జీవో కళ్యాణ మండపంలో సాయంత్రం ఐదు గంటలకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు ముఖ్యఅతిథిగా పాల్గొని పరీక్ష విధానం, సిలబస్, పరీక్షకు సిద్ధపడే ఇతర అంశాలపై వివరిస్తారన్నారు. యుటిఎఫ్, జన విజ్ఞాన వేదిక, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు హాజరయ్యే విద్యార్థు లకు 120 పేజీల స్టడీ మెటీరియల్ ఉచితంగా అందిస్తారన్నారు. అవగాహన సదస్సు గోడ పత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ చండూరు మండల అధ్యక్ష, కార్యదర్శులు బీవీ సుబ్బారావు, బి ఏడుకొండలు, రాష్ట్ర కౌన్సిలర్ రజనీ కుమారి, ఏ బాలసుబ్రమణ్యం, ఆర్ ఆనంద్ బాబు, ఎస్.కె అబ్దుల్ నబీ, ఎండి రఫీ వుల్లా, ఎస్కే జాన్ సైదా పాల్గొన్నారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్ జెవివి నాయకులు

సమస్యలపై దశలవారీ పోరాటాలు

- ఒక్క సమస్యనూ పరిష్కరించని వైసిపి ప్రభుత్వం : విఆర్ఎల సంఘం
- రేపు తహశీల్దార్ కార్యాలయాల వద్ద, 28న కలెక్టరేట్ వద్ద ధర్నాలు
- జనవరి 5న మంగళగిరి సిసిఎల్ఎ కార్యాలయం వద్ద మహాధర్నా

ప్రజాశక్తి-సత్తెనపల్లి

గ్రామ రెవెన్యూ సహాయకుల (విఆర్ఎ) సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని విఆర్ఎల సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు షేక్ బందగీ సాహెబ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సంఘం సత్తెనపల్లి డివిజన్ కమిటీ సమావేశం స్థానిక పుతుంబాక వెంకటపతి భవన్‌లో మంగళవారం జరిగింది. బందగీ సాహెబ్ మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చాక విఆర్ఎల సమస్యల్లో ఏ ఒక్కటీ పరిష్కరించలేదన్నారు. అధికారంలోకి రాగానే వారం రోజుల్లో విఆర్ఎల సమస్యలను పరిష్కరిస్తామని ప్రతిపక్ష నేతగా హామీనిచ్చిన జగన్ ఒక్క రూపాయి కూడా వేతనం పెంచకపోగా పోరాటాల ద్వారా సాధించుకున్న డిఎను నిలిపేశారని, రికవరీ పేరుతో రూ.కోట్లను విఆర్ఎల నుండి అక్రమంగా వసూలు చేశారని మండిపడ్డారు. సమస్యలపై పోరాడుతుంటే పోలీసుల ద్వారా పెద్ద ఎత్తున నిర్బంధం విధిస్తున్నారని విమర్శించారు. డిఎ రూ.500 ఇస్తామని ప్రస్తుత ప్రభుత్వం ప్రకటించి నాలుగు నెలలైనా ఇంత వరకు జీవో ఇవ్వలేదని చెప్పారు. ఈ నేపథ్యంలో దశలవారీ పోరాటాలకు విఆర్ఎలు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. గురువారం అన్ని తహశీల్దార్ కార్యాలయాల వద్ద, 28న కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహిస్తామని, జనవరి 5న మంగళగిరి సిపిఎల్ఎ కార్యాలయం వద్ద మహాధర్నా చేస్తామని ప్రకటించారు. సమావేశంలో సత్తెనపల్లి డివిజన్ అధ్యక్షులు పి.సంజీవరావు, కార్యదర్శి సుబ్బారావు, క్రోసూరు, రాజుపాలెం, అమరావతి, బెల్లంకొండ, నకరికల్లు, సత్తెనపల్లి మండలాల అధ్యక్షులు దినేష్, సిద్దయ్య, కోటేశ్వరరావు, సుందర్‌రావు, కాసులు, రవి, ముప్పాళ్ల మండల నాయకులు గన్‌సైదా, సరిత, నాయకులు శ్రీకాంత్, యాకోబు, శ్రీను, రాజు, జానమ్మ, వనజ, బేబీ, ముస్తఫా, బ్రహ్మయ్య, దేశపతి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బందగీ సాహెబ్

జాతీయ స్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎవంజి విద్యార్థులు ఎంపిక



ప్రజాశక్తి - చిలకలూరిపేట: జాతీయ స్థాయి నెట్‌బాల్ పోటీలకు స్థానిక ఎఎంజి స్కూల్ విద్యార్థిలు ఎంపికైనట్లు హెచ్‌ఎం కృపాదానం మంగళవారం తెలిపారు. విజయవాడలో ఈనెల 18న జరిగిన రాష్ట్రస్థాయి 29వ సబ్ జూనియర్ నెట్‌బాల్ టోర్నమెంట్‌లో తమ పాఠశాల 9వ తరగతి విద్యార్థులు కుంచపు రామారావు, తమ్మిశెట్టి చరణ్‌తేజ పాల్గొని ప్రతిభ చూపారన్నారు. ఈనెల 21-24 తేదీల్లో జార్ఖండ్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో వీరు ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని చెప్పారు. ఎంపికైన వారిని ఎఎంజి సంస్థ డైరెక్టర్ డాక్టర్ అరుణ్ కుమార్ కంటి మహంతి, జిల్లా నెట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి వెంకటేశ్వరరావు, పిఇటిలు రాజు, రాజేష్, ఉపాధ్యాయులు అభినందించారు.



ఆరోగ్యశ్రీలో రూ.25 లక్షల వరకూ వైద్యం

ప్రజాశక్తి - బెల్లంకొండ : పేదలకు మెరుగైన, నాణ్యమైన వైద్యం అందించేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన సాగుతోందని ఎమ్మెల్యే ఎన్.శంకరరావు అన్నారు. మండలంలోని న్యూ చిట్యాలలో ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీని ఎమ్మెల్యే మంగళవారం ప్రారంభించారు. ఆరోగ్యశ్రీ పరిధిలోకి మరిన్ని వైద్యసేవలను తేవడంతోపాటు ఖర్చు పరిమితిని రూ.25 లక్షలకు పెంచుతూ సిఎం చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని అన్నారు. గ్రామగ్రామన హెల్త్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధునికీరణ, ప్రతి మండలంలో ప్రభుత్వాస్పత్రులు, ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీల ఏర్పాటు వంటి సంచలన నిర్ణయాలతో ఆరోగ్యానికి వైసిపి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని చెప్పారు. ఇదిలా ఉండగా పులిచింతల నిర్వాసితుల కోసం ఉచిత రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పిస్తూ జీవో తేవడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేను గ్రామస్తులు సత్కరించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి జి.వెంకటరెడ్డి, ఎంపిపి సిహెచ్.పద్మ వెంకటేశ్వరరెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు వెంకట కోటేశ్వరరావు వైసిపి శ్రేణులు పాల్గొన్నారు.



క్షతగాత్రునికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - నాజెండ్ల : మండలంలోని తూబాడుకు చెందిన గోళ్లమూడి బాలస్వామి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. కాలు విరగడంతో చికిత్స కోసం రూ.20 వేలను పత్తిపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో టిడిపి మండల అధ్యక్షులు బి.సత్యన్నారాయణ మంగళశారం అందించారు. నాయకులు డి.వేంకటేశ్వర్లు, శివశంకర్, బాబు పాల్గొన్నారు.

సిహెచ్‌సిలో సెమీక్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - వినుకొండ : స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఆరోగ్య మిత్ర ఎం.బుజ్జి అధ్యక్షతన మంగళవారం నిర్వహించగా సూపరింటెండెంట్ డాక్టర్ రజాక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. క్రిస్మస్ సందేశాన్ని పాస్టర్ సైమన్ పీటర్ వివరించారు. ఆస్పత్రిలో గతంలో పని చేసిన డాక్టర్ నరేష్, టెక్నీషియన్ యామిని సన్మానించారు. అనంతరం ఐసిటిసి తరఫున అనాథ పిల్లలకు వస్త్రాలు పంపిణీ చేశారు.

ఓటు నమోదుపై విస్తృతంగా అవగాహన కల్పించాలి



బిఎల్ ఓల సందేహాలను నివృత్తి చేస్తున్న ఎలక్షన్ రోల్ అబ్జర్వర్ శ్రీధర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

యువ, భావి ఓటర్లకు ఓటు నమోదు గురించి విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఎలక్షన్ రోల్ అబ్జర్వర్ చెప్పారు. మంగళవారం స్పందన హాలులో సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, డిఆర్ఒ వినాయకం పాల్గొన్నారు. ఈ సందర్భంగా అబ్జర్వర్ మాట్లాడుతూ నూతన జనవరి 1వ తేదీ నాటికి 18 ఏళ్లు నిండిన వారు ప్రతి ఒక్కరికి ఓటు నమోదుకు అవకాశం ఉందని, ఫారం -6, ఎలా భర్తీ చేశారు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఫారం -7 మరణించిన ఓటును ఎలా తొలగించారని అడిగి తెలుసుకున్నారు. ఫారం-8 కింద పేరులలో, చేర్పుల మార్పులలో పదో తరగతి సర్టిఫికెట్ అర్హతగా గుర్తించి క్షుణ్ణంగా పరిశీలించి, పంచనామా నిర్వహించి ఓటర్ తొలగించాలని తెలిపారు. ఎక్కడా బలవంతంగా ఓట్లు తొలగించరాదని బిఎల్‌ఓలను ఆదేశించారు. చనిపోయిన లేదా నియోజకవర్గాన్ని విడిచిపెట్టిన వ్యక్తులకు సంబంధించిన ఎంట్రీలను క్షుణ్ణంగా పరిశీలించి ఓట్లను తొలగించాలని తెలిపారు. పేర్లు చేర్చడం, అభ్యంతరాలు క్లైమలను జాగ్రత్తగా పరిశీలించి తొలగించాలని తెలిపారు.

పాదర్శకంగా ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు ఉండాలి

ఓటర్ల నమోదు మార్పులు చేర్పులు పారదర్శకంగా జరగాలని పల్నాడు జిల్లా ఎలక్షన్ రోల్ అబ్జర్వర్ శ్రీధర్ బి.ఎల్.ఓ లను ఆదేశించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం- 2024 లో భాగంగా పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట వినుకొండ రోడ్డులో గల హార్డ్ హై స్కూల్ లో మంగళవారం ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ పరిధిలో పలు దరఖాస్తులను శ్రీధర్ పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డిఆర్ఒ వినాయకం, మున్సిపల్ కమిషనర్ ఎం.రామ్మోహనరావు, తహశీల్దార్ రమణ నాయక్ పాల్గొన్నారు.

ఓటర్ల నమోదులో అవకతవకలు : టిడిపి

వినుకొండ నియోజకవర్గంలో ఓట్ల అవకతవకల పై ఆధారాలతో ఎలక్షన్ రోల్ అబ్జర్వర్ శ్రీధర్‌కు, జిల్లా కలెక్టర్‌కు వినుకొండ నియోజకవర్గ టిడిపి నాయకులు ఫిర్యాదు చేశారు. వీటిపై విచారణ చేస్తామని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఫిర్యాదు చేసిన వారిలో టిడిపి నాయకులు ఆర్.రాపర్ల జగ్గారావు, ఎం.సుబ్బారావు ఉన్నారు.



ఫిర్యాదు అందిస్తున్న కన్నా లక్ష్మీనారాయణ

బతికున్నవారి ఓట్లు తొలగిస్తున్నారు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ : సత్తెనపల్లి నియోజకవర్గంలో టిడిపి సానుభూతిపరుల ఓట్లు తొలగిస్తున్నారని, బతికున్న వారు చనిపోయినట్లు చూపించి ఓట్లు తొలగించేందుకు దరఖాస్తులు పెడుతున్నారని పల్నాడు జిల్లా ఎన్నికల పరిశీలకులు బి.శ్రీధర్‌కు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ ఫిర్యాదు చేశారు. సత్తెనపల్లి మండలం కంకణాలపల్లి పంచాయతీ పరిధిలోని వెన్నాదేవిలో పోలింగ్ కేంద్రాలను పరిశీలనకు శ్రీధర్ మంగళవారం వచ్చారు. ఓటర్ల జాబితా సవరణపై బిఎల్‌ఓలతో సమావేశమయ్యారు. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వాలంటీర్ల ద్వారా ఓట్లు తొలగించే ప్రయత్నం చేస్తున్నారని, అబ్బూరులో ఓకే వ్యక్తి బల్క్‌గా ఓట్లు తొలగించాలని ఫారం-7 దరఖాస్తులు చేశారని ఫిర్యాదు చేశారు. ఓటర్ల జాబితాలో డోర్ నంబర్లు వారిగా ఓట్లు లేవన్నారు. ధూళిపాళ్లకు చెందిన కుందేటి జగన్నాథం బతికుండగానే చనిపోయాడని ఓటు తొలగింపు కోసం దరఖాస్తు చేశారని చెప్పారు. నోటీసుపై తేదీ లేకుండా నోటీసులు ఇస్తున్నారని అన్నారు. పనుల కోసం తాత్కాలికంగా వలస వెళ్లిన కూలీలు ఓట్లు తొలగిస్తున్నారని, వీటిపై సమగ్రంగా విచారణ చేయాలని కోరారు. 15 రోజుల్లో విచారణ జరిపి తప్పుడు దరఖాస్తులు పెట్టిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని శ్రీధర్ హామీ ఇచ్చారు. ఫారం-7 దరఖాస్తులు సమగ్రంగా విచారణ చేపట్టాలని ఆర్డీఓ బిఎల్ఎన్ రాజకుమారి, తహశీల్దార్ సురేష్‌ను ఆదేశించారు.

మిర్చి పంట ధ్వంసంపై టిడిపి నిరసన

ప్రజాశక్తి - వినుకొండ

రాజకీయ కక్షతో మిర్చి పంటను ధ్వంసం చేసిన దుండగులను శిక్షించాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మండలంలోని నడిగడ్డలో ధ్వంసమైన మిర్చి పొలంలో మంగళవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు ఎం.ఆంజనేయులు, సీనియర్ నాయకులు ఎల్.వెంకట్రావు, పి.నాగేశ్వరరావు మాట్లాడుతూ టిడిపి గ్రామ అధ్యక్షులు పూడెపూడి వీరాంజనేయులు, అతని సోదరి వనజాక్షిపై రాజకీయ కక్షతో అధికార పార్టీకి చెందిన వారు మిర్చి పంటను నరికివేశారని అన్నారు. వీరాంజనేయులు, వారి కుటుంబ సభ్యులు టిడిపిలో చురుగ్గా పనిచేస్తున్న కారణంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఇలాంటి కక్ష సాధింపు చర్యలు చేయిస్తున్నారని ఆరోపించారు. వైసిపిలో చేరాలని ఒత్తిళ్లు తెచ్చి చేరని కారణంగా గతంలోనూ వీరి కుటుంబాలపై అక్రమ కేసులు పెట్టించారని అన్నారు. ఎన్నడూ లేని విధంగా పచ్చని పల్లెల్లో ఎమ్మెల్యే చిచ్చు పెడుతున్నారని, తన రాజకీయాల కోసం ప్రజల్ని బలి చేస్తున్నారని మండిపడ్డారు. మిర్చి మొక్కలను నరికిన ఘటనలో వైసిపి దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వి.పేరయ్య, కె.వెంకటరెడ్డి, బి.గోవిందరాజులు, ఆర్.వీరాంజనేయరెడ్డి, ఎం.రామ బ్రహ్మం, వి.కృష్ణారెడ్డి, ఎం.ఏడుకొండలు పాల్గొన్నారు.



పొలంలో నిరసన తెలుపుతున్న బాధితులు, నాయకులు

నేడు ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభ

ప్రజాశక్తి - నరసరావుపేట : భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) పల్నాడు జిల్లా 2వ మహాసభ నరసరావుపేటలోని పల్నాడు విజ్ఞాన కేంద్రం షేక్ సాబ్జి ప్రాంగణంలో బుధవారం నిర్వహిస్తామని జిల్లా కార్యదర్శి కె.సాయికుమార్ తెలిపారు. మహాసభకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు వినోద్ హాజరవుతారని తెలిపారు. గత కార్యక్రమాలను సమీక్షించి భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందిస్తామని, విద్యారంగ అభివృద్ధికి అవసరమైన తీర్మానాలను ఆమోదిస్తామని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు అమూల్య, నరేంద్ర పాల్గొన్నారు.



మేయర్‌ను కలిసిన పోసాని

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



రాష్ట్ర చలన చిత్ర, నాటకరంగ అభివృద్ధి సంస్థ చైర్మన్ పోసాని కృష్ణ మురళి గుంటూరు నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడ్ని మంగళ వారం సంపత్ నగర్ లోని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. 23న గుంటూరు నగరంలోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నిర్వహించనున్న నంది నాటక పోటీల ప్రారంభ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆహ్వాన పత్రం అంద జేశారు.

రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



టోర్నమెంట్ ప్రారంభిస్తున్న గోపినాధరెడ్డి

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సభ్యులు, ఇంటర్ క్లబ్ రాష్ట్రస్థాయి అండర్-14 బాలుర క్రికెట్ టోర్నమెంట్‌ను గుంటూరులోని మాజేటి గురవయ్య పాఠశాల మైదానంలో మంగళవారం ప్రారంభం అయ్యాయి. తొలి రోజు శ్రీరామ క్రికెట్ క్లబ్, గుంటూరు రిక్రియేషన్ క్లబ్ మధ్య మ్యాచ్ జరిగింది. శ్రీరామ క్రికెట్ క్లబ్ తొలుత బ్యాటింగ్ చేసి నిర్ణీత 40 ఓవర్లలో 271/7 పరుగులు చేసింది. అనంతరం గుంటూరు రిక్రియేషన్ క్లబ్ టీమ్ 40 ఓవర్లలో 236/8 పరుగులు చేసింది. శ్రీరామక్రికెట్ క్లబ్ విజయం సాధించినట్టు నిర్వహాకులు ప్రకటించారు. అదే విధంగా పేరేచర్ల, నర్సరావుపేట తదితర ప్రాంతాల్లో కూడా ఇదే రీతిలో క్రికెట్ మ్యాచ్‌లు జరిగాయి. ఈ మ్యాచ్‌ను ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్‌కార్యదర్శి గోపినాథరెడ్డి ప్రారంభించారు. గుంటూరు అసోసియేషన్ అధ్యక్షులు రమణమూర్తి,కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మోటార్ వైర్ల చోరీ నిందితులను అరెస్టు చేయాలి

ప్రజాశక్తి - తాడికొండ

పొలాల్లో మోటార్ల వైర్ చోరీ నిందితులను అరెస్ట్ చేసి రైతులకు న్యాయం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్ అన్నారు. మంగళవారం పొన్నెకల్లు, గరికపాడు గ్రామాల మధ్య ఉన్న పంట పొలాల్లో మోటార్ వైర్ల చోరీ బాధిత రైతులతో ఆయన మాట్లాడారు. ప్రకృతి వైపరీత్యాలకు రైతు నలిగిపోతుంటే మరోపక్క రైతులు తమ పంటలను కాపాడుకోవడానికి ఏర్పాటు చేసుకున్న బోర్లకు ఉన్న వైర్లు , పైపులు విద్యుత్తు తీగలను రాత్రి వేళల్లో దొంగలిస్తున్నారని రైతులు తన దృష్టికి తెచ్చారని అన్నారు. ఇప్పటికే 16 మంది రైతులకు చెందిన వైర్లు, ప్లాస్టిక్ పైపులు, ట్యూబులు చోరీకి గురయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీటి విలువ దాదాపు 3లక్షల 50వేలుగా ఉంటుందని తెలిపారు. ఇప్పటికే ఒక్కో రైతు విద్యుత్‌నకు సంబంధించి రూ.50వేలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. తిరిగి మరల వైర్లను ఏర్పాటు చేసుకోవాలంటే రైతుపై మరింత భారం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి దొంగలను పట్టుకుని తమకు న్యాయం చేయాలని రైతులు కోరారు. ఈ విషయమై స్థానిక ఎస్ఐ నాగార్జునను వివరణ కోరగా రైతుల ఫిర్యాదు చేసిన మాట వాస్తవమని అంగీకరించారు.



తాడికొండలో బాధిత రైతులతో మాట్లాడుతున్న కంచుమాటి అజయ్‌కుమార్

కేసు నమోదు చేశామని అసలు నిందితులు పరారీలో ఉన్నారని వారిని పట్టుకునే ప్రయత్నంలో ఉన్నామని తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘ నాయకులు కే పూర్ణచంద్రరావు, వై అంజిరెడ్డి, రైతులు బి కారసాల పరమేశ్వరరావు, కుందూరు సాయిరాం తదితరులు పాల్గొన్నారు.



ముళ్లకంచెను తొలగించాలని వినతి

ప్రజాశక్తి - మంగళగిరి

ఉండవల్లి రెండవ సచివాలయ పరిధిలో డొంక రోడ్డుకు ఇరువైపుల పెరిగిన ముళ్ళ కంచెను తొలగించాలని మంగళవారం రైతు సంఘం ఆధ్వర్యంలో ఎంటిఎంసి కమిషనర్ వి నిర్మలా కుమార్ కు రైతు సంఘం నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఉండవల్లి దళితవాడ కరకట్ట నుండి నులకపేట మాత శిశు ఆశ్రమం వరకు గల గుంటూరు ఛానల్ ప్రక్కన ఉన్న డొంక రోడ్డు ఇరు వైపులా దట్టంగా పెరిగిన ముళ్లకంచెతో రైతులకు పొలాలు వెళ్ళుటకు ఆటంకంగా ఉందని, 250 ఎకరాల్లో వరి పంట తెచ్చుకోవడానికి డొంక రోడ్డులో పెరిగిన ముళ్ళకంచ ఆటంకంగా ఉందని వెంటనే తొలగించాలని విన్నవించారు. దీనిపై కమిషనర్ స్పందించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జొన్న శివశంకరరావు, రైతు సంఘం నాయకులు డి వెంకట రెడ్డి, ఏ సాంబి రెడ్డి, డి రాజేంద్ర రాజు పాల్గొన్నారు.

సచివాలయంలో బోర్డులు ఏర్పాటు

ప్రజాశక్తి - తెనాలి :సంక్షేమ పథకాలు అమలు చేయడమే పరమావధిగా ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. పట్టణంలోని నాజరుపేట11, 12వ సచివాల యంలో, 38వ వార్డు 43వ సచివాలయంలో ప్రజలకు అమలు చేసిన సంక్షేమ పథకాలు, లబ్ధిదారుల వివరాలను ప్రదర్శిస్తూ బోర్డులు ఏర్పాటు చేశారు. సచివాలయాల వద్ద సమావేశం లో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులలో ఉన్నప్పటికీ ప్రజల సంక్షేమాన్ని కోరి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. 38వ వార్డులో రూ 17 కోట్లు, 11లో రూ 15 కోట్ల సంక్షేమ పథకాలకు వెచ్చించినట్లు చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు వీర్లపాటి విజయలక్ష్మి, షేక్ మహబూబ్ బాషా తదిరులు పాల్గొన్నారు.

పరిశోధనల్లో భారత్‌దే పై చేయి

సిసిఎంబి డైరెక్టర్ డాక్టర్ వినయ్ కె నందికూరి

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

సూక్ష్మ క్రిములపైన పరిశోధనలలో భారత్ దే పై చేయి అని హైదరాబాదుకు చెందిన సిసిఎంబి (సెంటర్ ఫర్ సెల్యూలర్ మాలుక్యులర్ బయాలజీ) డైరెక్టర్ డాక్టర్ వినయ్ కె నందికూరి అన్నారు. మంగళవారం వర్శిటీలోని పరిశోధనా మరియు అభివృద్ధి హాలులో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సుకు ముఖ్య అతిథిగా ప్రసంగించారు. కెఎల్ వర్శిటీలో ఉన్న వ్యవసాయం, బయో టెక్నాలజీ, ఫుడ్ టెక్నాలజీ, ఫార్మసీ, రసాయనిక శాస్త్రం వంటి ముఖ్య మైన ఐదు విభాగాలు కలిసి నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సుకు ప్రపంచ దేశాల నుండి వక్తలు హాజరు కావడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. సూక్ష్మ క్రిముల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా టిబి వ్యాదిని ప్రజలు నిర్లక్ష్యం చేయడం వలననే ప్రమాదంగా మారుతుందన్నారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యమన్నారు. సదస్సుకు గౌరవ అతిథిగా హాజరయిన కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ వైస్ చాన్సలర్ కోనేరు రాజాహరీన్ మాట్లాడుతూ బైయో టెక్నాలజీ విభాగంలో చేసిన పలు రకాల పరిశోధనల వలన ఎయిడ్స్, క్యాన్సర్ వంటి



మరణకర రోగాలతో పాటు కరోనా, మెదడుకు సంభందించిన మనసిక రోగాలకు కూడా పలురకాల ఔషదాలను కనుగొన్నారని అన్నారు. దీని వెనుక బయో టెక్నాలజీ పరిశోధకుల నిరంతర కృషి ఉందని కొనియాడారు. సందర్భంగా తమ వర్శిటీ తరుపున వైద్య, ఆరోగ్య, బయోటెక్నాలజీ, వక్ష శాస్త్రం, ఫార్మా , వ్యవసాయ తదితర రంగాలలో ఆయా ప్రాంతాలలో ఉండి పరిశోధనలు చేసి మానవాళిని రోగాల నుండి కాపాడడానికి కృషి చేస్తున్న శాస్త్రవేత్తలకు అవార్డులను ప్రకటించారు. అనంతరం ఆయా రంగాలలో పరిశోధనలు చేసి విజయం సాధించిన ప్రముఖ శాస్త్రవేత్త లకు అవార్డులను ప్రధానం చేశారు.సదస్సుకు బయో టెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ కె.శ్రీనివాసులు కన్వీనర్ గా వ్యవహరించారు.

పాఠశాలకు రూ.25 వేలు వితరణ

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండల కేంద్రం దుగ్గిరాలలోని జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్లో భౌతిక శాస్త్రం టీచర్గా పనిచేస్తున్న ఆలూరి శోభారాణి మంగళవారం తన పుట్టినరోజు సందర్భంగా ప్రధానోపాధ్యా యురాలు ఎస్ శోభా దేవికి రూ.25వేలు నగదును వితరణగా అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాం శాల అవసరాల నిమిత్తం వినియో గించ వలసిందిగా కోరారు. గ్రామానికి చెందిన విశ్రాంత ఉద్యోగి చుండూరు భాస్కర రావు మండల స్థాయిలో జరిగిన సైన్స్ ఎగ్జిబిషన్లో జిల్లా స్థాయికి ఎన్నికైన విద్యార్థిని ఆశ్రితకు, క్విజ్‌లో ఎన్నికైన నలుగురు విద్యార్థినులకు జామెంట్రీ బాక్సులు బహుమతులుగా అంద జేశారు.

అభివృద్ధి పనులు పరిశీలించిన ఎమ్మెల్సీ

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి నియోజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను మంగళవారం ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఇంచార్జ్ గంజి చిరంజీవి, కమిషనర్ నిర్మల్ కుమార్ , అధికారులతో కలిసి పరిశీలించారు. మార్కెట్ సెంటర్లో సుమారు రూ. 50 లక్షల వ్యయంతో జరుగుతున్న డ్రైన్ నిర్మాణ పనులను పరిశీలించి త్వరిత గతిలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పాత బస్టాండ్ సెంటర్లో నిర్మాణం జరుగుతున్న చేనేత భవన్ పరిశీలించారు.

తోకల నాగేశ్వరరావు మృతికి డొక్కా నివాళి

ప్రజాశక్తి - తుళ్లూరు

మండలంలోని బోరుపాలెం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు తోకల నాగేశ్వరరావు(46) అనారోగ్యంతో మంగళవారం తెల్లవారు ఝామున కన్నుమూశారు. నాగేశ్వరరావు అకాల మృతి చాలా బాధాకరమని వైసిపి గుంటూరు జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ నివాళి అర్పించారు. నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

రూ.25 లక్షలకు పెంచడం హర్షణీయం

ప్రజాశక్తి -దుగ్గిరాల

ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని అందువలన ఆరోగ్యశ్రీ పథకం ఐదు లక్షల నుండి రూ. 25 లక్ష లకు పెంచుతున్నారని ఎంపీపీ దాన బోయిన సంతోష రూపవాణి అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాల యంలో మంగళవారం ఆరోగ్యశ్రీ క్రొత్త బ్రోచర్‌ను విడుదల చేశారు. స్థానిక పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ అబ్దుల్ రెహమాన్ ఆరోగ్యశ్రీ పథకానికి సంబంధించిన వివరాలను తెలియజేశారు. వాలంటీర్లు ఏ ఎన్ ఎం లు ప్రతి ఇంటికి తిరిగి అవగాహన కల్పించి యాప్‌ను ప్రతి ఇంట్లో ఒకరికి ఫోన్‌లో డౌన్లోడ్ చేస్తా రన్నారు. దీనిలో ఆరోగ్యశ్రీ వివరాలు ఏ ఆసుపత్రులలో ఏ జబ్బులకు ఆరోగ్యశ్రీ వర్తిస్తుంది అనే సమాచారం ఈ యాప్‌లో ఉంటాయన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి మేకతోటి అరుణ, ఇన్చార్జి ఎంపీడీవో డి వీరయ్య, డాక్టర్ ఇందిరా కంఠం రాజు కొండూరు సర్పంచ్ ఉన్నం ఝాన్సీ తుమ్మపూడి తదితరులు పాల్గొన్నారు.



క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న మినిస్ట్రీస్ బృందం

మైకా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సెమీక్రిస్మస్

ప్రజాశక్తి - తెనాలి :స్థానిక ఐతానగర్ మైకా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు మంగళవారం నిర్వహించారు. మినిస్ట్రీస్ అధినేత పాముల రవికుమారి క్రిస్మస్ కేక్ కట్ చేసి, దైవ సందేశాన్ని అందించారు. మినిస్ట్రీస్ సండే స్కూల్ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. సాంస్కృతిక ప్రదర్శనలలో విజేతలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న విజయవాడ బెంజ్ సర్కిల్ సిఐ యు రామారావు, వైసిపి నాయకులు అక్కిదాసు కిరణ్ కుమార్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాముల రిచర్డ్స్, లూజ్ వెల్ట్, సాల్మన్, రూత్ సమూయేలు, పాముల ప్రసంగి, సునీల్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కుమ్మర క్రాంతికుమార్

కులగణన చేపట్టాలని 22న ర్యాలీ, ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు

కులగణన తక్షణమే చేపట్టాలని ఈనెల 22న పూలే విగ్రహం నుండి అమరావతి రోడ్డులోని మండల్ సెంటర్ ర్యాలీ, మహాధర్నా నిర్వహిస్తున్నట్లు బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి కుమ్మర క్రాంతికుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక చుట్టుగుంట సెంటర్‌లోని సంఘ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుల గణన చేయకుండా తేదీలు మారుస్తూ సిఎం జగన్మోహన్‌రెడ్డి బిసిలను మోసం చేస్తున్నాడని విమర్శించారు. బిసి శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్ కులగణన అప్పుడు చేస్తాం.. ఇప్పుడు చేస్తాం అని తేదీలు చెబుతు న్నారని, కానీ కార్యాచరణలో ముందుకు పోవట్లే దన్నారు. కులగణన విషయంలో మొదటి నుండి వ్యతిరేక వైఖరి అవలంబిస్తున్న బిజెపికి తొత్తుగా మారి వైసిపి బిసి ప్రజలను మోసం చేస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కులగణన చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు కె.హనుమంతరావు, కె.వి.సుబ్ర హ్మణ్యం, గోపి, రమేష్,శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు వ్యాపార రంగంలోనూ రాణించాలి

ప్రజాశక్తి-తాడేపల్లి



మాట్లాడుతున్న సిస్టర్ ఉదయ

మహిళలు వ్యాపార రంగంలోనూ రాణించాలని ట్రెజరర్ దాసరి నాగలక్ష్మి అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో గుడ్‌షెపర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ ప్రోత్సహిస్తున్న స్వయం కృషి పరస్పర సహకార సహాయ పొదుపు, పరపతి సంఘం ఆధ్వర్యంలో మంగళ వారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగలక్ష్మి మాట్లాడుతూ కోఆపరేటివ్ గతంలో కేవలం ఒక్క పాడి పరిశ్రమ ద్వారా జీవనం సాగించే మహిళలకు మాత్రమే సభ్యత్వం పొందే ఉండేదని, నేడు చిన్న వ్యాపారాలు చేసుకునే వారికి కూడా అవకాశం కల్పించినట్లు చెప్పారు. గ్రామ స్థాయిలో ఎంతో మంది మహిళలు ఈ విషయం తెలియక వడ్డీ వ్యాపారస్తుల వద్ద అధిక వడ్డీలకు డబ్బులు తీసుకుని తిరిగి చెల్లించే క్రమంలో చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గుడ్‌షెపర్డ్ కాన్వెంట్ సుపీరియర్ సిస్టర్ ఉదయ మాట్లాడుతూ ఈ సంవత్సర కాలంలో సుమారు 65 మంది కోఆపరేటివ్ ద్వారా సహాయం పొందారని చెప్పారు. నూతనంగా 70 మంది వరకు సభ్యత్వం తీసుకోవడం శుభపరిణామమన్నారు. 150 మంది మహిళలతో ప్రారంభమై నేడు 320 మంది సభ్యత్వం కలిగి ఉండటం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అత్తోట పోతురాజు, కె.కార్తీక, డి.నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేడు వర్సిటీలో మిల్లెట్ ఫుడ్ ఫెస్ట్

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని డిపార్ట్మెంట్ ఆఫ్ ఫుడ్ సైన్స్ న్యూట్రిషన్ అండ్ డైటీటిక్స్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం మిల్లెట్ ఫెస్ట్ నిర్వహిస్తున్నట్లు విభాగాధిపతి డాక్టర్ కె.వి శాంతిశ్రీ తెలిపారు. అంతర్జాతీయ చిరు ధాన్యాల సంవత్సరం వేడుకల సందర్భంగా ఈ ఫెస్ట్ ను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో వరి వంటి ప్రధాన ధాన్యాల ఆహార కొరత ఏర్పడనున్నదనీ, నిరంతరం పెరుగుతున్న జనాభా అవసరాలకు సాగు చేస్తున్న వరి పంట సరిపోదని, అనుకోకుండా సంభవించే వాతావరణ మార్పులు, అకాల వర్షాలు తదితర విపత్తులతో వరిసాగు కష్టమవుతుందన్నారు. వాటన్నిటిని అధిగమించాలంటే చిరుధాన్యాల వైపు మొగ్గుచూపటం శ్రేయస్కరమని పేర్కొన్నారు. చిరుధాన్యాలలో వరి ధాన్యం కన్నా పోషక విలువలు మరియు పీచు పదార్థము ఎక్కువగా ఉంటాయని ఈ చిరుధాన్యాలను సిరి ధాన్యాలుగా గుర్తించి ఇప్పటినుంచి మన ఆహారంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వర్సిటీ వికాస్ భవన్‌లో నిర్వహించే ఫెస్ట్‌లో చిరుధాన్యాల ప్రమోషన్ ఉంటుందన్నారు. అధికారులు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు ఈ ఫెస్టును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

జాతీయస్థాయి యోగాసన పోటీలకు విజ్ఞాన్ విద్యార్థులు

ప్రజాశక్తి-గుంటూరు



విద్యార్థులను అభినందిస్తున్న లావు రత్తయ్య

వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీకి చెందిన 6గురు విద్యార్థులు జాతీయ స్థాయి యోగాసన చాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికయ్యారని వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పీ.నాగ భూషణ్ తెలిపారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో యోగా సన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నిర్వహించిన 4వ రాష్ట్రస్థాయి యోగాసన చాంపియన్‌షిప్‌లో తమ యూనివర్సిటీకు చెందిన కే.సాయిక్రిష్ణ, ఈ.చరణ్ గణేష్‌రెడ్డి రిథమిక్ పెయిర్ యోగాసన విభాగంలో గోల్డ్ మెడల్ సాధించి నేషనల్ లెవల్ చాంపియన్‌షిప్‌కు ఎంపికయ్యారని వెల్లడించారు. కట్టా రాజ్‌కుమార్, దారపునేని ఓం వెంకట సాయిచైతన్య ఆర్టిస్టిక్ యోగాసన పెయిర్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించి నేషనల్ లెవల్ చాంపియన్‌షిప్‌కు ఎంపికయ్యారన్నారు. ఈ.మనాల్, జీ.ఆనంద్ ఆర్టిస్టిక్ యోగాసన పెయిర్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించి నేషనల్ లెవల్ చాంపియన్‌షిప్‌కు మొదటి స్టాండ్‌బై ప్లేయర్లుగా ఎంపికయ్యారన్నారు. పతకాలు సాధించి జాతీయ స్థాయి చాంపియన్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులను విజ్ఞాన్స్ ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వీసీ పీ.నాగభూషణ్ తదితరులు అభినందించారు.

భాష్యంలో ఉత్కంఠగా అబాకస్ మంత్ర

ప్రజాశక్తి-గుంటూరు



బహుమతులు అందజేస్తున్న భాష్యం రామకృష్ణ తదితరులు

చిన్న నాటి నుండే విద్యార్థులు అబాకస్‌ను నేర్చుకోవటం ద్వారా గణితంలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చుని భాష్యం విద్యా సంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ అన్నారు. మంగళవారం భాష్యం విద్యా సంస్థల ఆధ్వర్యంలో మెయిన్ క్యాంపస్‌లో అబాకస్ మంత్ర పేరుతో విద్యార్థులకు పరీక్ష నిర్వహించారు. ఛైర్మన్ రామకృష్ణ మాట్లాడుతూ అబాకస్ మంత్రలో 120 మంది విద్యార్థులు పాల్గొంటే అర్బన్ -1 భాష్యం లిటిల్ ఛాంప్స్ విద్యార్థులు 24 బహుమతులకుగాను 19 కైవసం చేసుకున్నారని తెలిపారు. ఎక్సెల్ అబాకస్ ఐక్యూ నిర్వాహకురాలు ఎన్.ప్రేమలత కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. రామకృష్ణ చేతులమీదుగా విజేతలకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో అర్బన్ జెడ్ఈఒ శివ, ప్రిన్సిపాల్ కృష్ణకిషోర్, లిటిల్ ఛాంప్స ప్రిన్సిపాల్ శిరీష పాల్గొన్నారు.


బహుమతులు అందచేస్తున్న వై.వి.ఆంజనేయులు తదితరులు

చలపతిలో ఎఎన్‌యుఐసి మహిళా చెస్ పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు

చలపతి ఫార్మసీ కాలేజిలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నిర్వహిస్తున్న రెండ్రోజుల అంతర కళాశాలల చదరంగం టోర్నమెంట్ మంగళవారం ప్రారంభమైంది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నాదెండ్ల రామారావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుల్లోనే కాకుండా క్రీడల ద్వారా కూడా అత్యున్నత శిఖరాలు అధిరోహించవచ్చని, అందులోనూ చదరంగం వంటి క్రీడల ద్వారా విద్యార్థుల ఆలోచన మెరుగుపడి, ఏకాగ్రత మరింత పెరుగుతుందన్నారు. మొదటి రోజు పోటీల్లో సెయింట్ ఆన్స్, ఆర్‌విఆర్ అండ్ జెసి, జెకెసి కాలేజిలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు గెలుపొందాయి. ఈ పోటీలకు పర్యవేక్షకులుగా ఏఎన్‌యు నుండి ఎ.వి.రాఘవయ్య పాల్గొన్నారు. విజేతలకు చలపతి అధినేత వై.వి.ఆంజనేయులు, నాదెండ్ల రామారావు బహుమతులు అందచేశారు.

పేదలకు మెరుగైన వైద్యం అందిస్తాం


ఆరోగ్యశ్రీ కార్డులను విడుదల చేస్తున్నమంత్రి, కలెక్టర్ వేణుగోపాలరెడ్డి, ఎమ్మెల్సీ అప్పిరెడ్డి

ఆరోగ్యశ్రీ స్మార్టు కార్డుల పంపిణీ సభలో మంత్రి రజిని

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రజలకు మెరుగైన ఆరోగ్యం అందించేందుకు ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖలో ఎన్నో విప్లవాత్మక మార్పులు, సంస్కరణలను తీసుకువచ్చిందని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. మంగళవారం స్థానిక భారత్ పేటలోని 140 వార్డు సచివాలయం వద్ద డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ వైద్యసేవలు రూ.25 లక్షల వరకు పెంపుదలపై అవగాహన కార్యక్రమం, అధునీకరించిన ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులను మంత్రి పంపిణీ పంపిణీ చేశారు. రజిని మాట్లాడుతూ పేద ప్రజలంతా ఆరోగ్యంతో ఉండాలన్న సంకల్పంతో గతంలో ఆరోగ్యశ్రీ పథకంలో 1059 ఉన్న వైద్య చికిత్సలను రాష్ట్ర ముఖ్యమంత్రి 3,257కు పెంచి పేదవాళ్ళ ఆరోగ్యం, ఉచిత వైద్యంకు అడుగులు ముందుకు వేస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాల్లో ఆరోగ్యశ్రీ పథకంకు దాదాపు రూ. 5,100 కోట్లు ఖర్చుపెడితే, ప్రస్తుతం పేదవాడి ఆరోగ్యంకు భరోసా కల్పించేందుకు మనసున్న ముఖ్యమంత్రి ఆరోగ్యశ్రీ పథకంకు ఏడాదికి రూ.4000 కోట్లు ఖర్చు చేశామన్నారు. గతంలో నెట్ వర్క్ ఆసుపత్రులు 715 ఉంటే, ప్రస్తుతం 2,350 కి పైగా ఎన్ ప్యానెల్ ఆసుపత్రులను పెంచి పేదవారికి పూర్తి స్థాయిలో ఉచితంగా నాణ్యమైన వైద్యం అందించటం జరిగిందన్నారు. గ్రామ స్థాయిలో ఉన్న విలేజ్ క్లినిక్ ల నుంచి పీహెచ్సీలు, సీహెచ్సీలు, ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులు, టీచింగ్ ఆసుపత్రులు మెడికల్ కళాశాలకు నాడు నేడు ద్వారా రూ.17,000 కోట్లు తో అభివద్ధి చేసి కార్పరేట్ స్థాయిలో నాణ్యమైన వైద్య సేవలు అందించేలా తీర్చిదిద్దటం జరిగిందన్నారు. వైద్యారోగ్య శాఖలో వైద్యులు, వైద్యసిబ్బందిని 53,000 వరకు నియమాకం చేశామన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి గ్రామంలో సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలతో వైద్యశిబిరాలను ఎంతో విజయవంతంగా నిర్వహించామన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ ఫేజ్ జనవరి 1 వ తేదీ నుంచి నిర్వహించి, మరింత మెరుగ్గా నాణ్యమైన వైద్యసేవలను అందించటం జరుగుతుందన్నారు. శాసన మండలి ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి, జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తీ చేకూరి, ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్, నగరపాలక సంస్థ మేయరు కావటి శివనాగ మనోహర్ నాయుడు, డా. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సీఈఓ బాలాజీతో కలిసి మంత్రి రజనీ ఆరోగ్యశ్రీ కార్డులను ఆవిష్కరించి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. డిప్యూటీ మేయరు సజీలా, రాష్ట్ర కుమ్మరి శాలివాహన కార్పోరేషన్ చైర్ పర్సన్ మండేపూడి పురుషోత్తం, గుంటూరు రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీకర్, డీఎంహెచ్ఒ డా. శ్రావణ బాబు, ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ డా. విజయ్ ప్రకాష్, తహశీల్దార్ సాంబశివరావు, కార్పోరేటర్లు ఉషారాణి, శ్రీవల్లీ , మాజీ డిప్యూటీ మేయరు తాడిశెట్టి మురళీ మోహన్ తదితరులుపాల్గొన్నారు.

విధినిర్వహణలో అలసత్వం తగదు

జిజిహెచ్ వైద్యులకు డాక్టర్ కిరణ్‌కుమార్ హెచ్చరిక

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి


ఆస్పత్రిలో వివిధ విభాగాలను తనిఖీ చేస్తున్న డాక్టర్ కిరణ్‌కుమార్

ప్రభుత్వ ఆసుపత్రిలో వివిధ విభాగాధిపతులు, యూనిట్ చీఫ్‌లు విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ విచారం వ్యక్తం చేసారు. మంగళవారం వివిధ వార్డులను ఆయన పరిశీలించారు. సోమవారం డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (అకాడమీ) డాక్టర్ జి రఘునందన్ అవుట్ పేషంట్ (ఓ పి) విభాగాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సమయంలో కొంతమంది హెచ్ ఓ డి లు తమ స్థానాల్లో లేకపోవడం పై అసంతృప్తి వ్యక్తం చేశారని ఆయన తెలిపారు. కనీసం అసోసియేట్ ప్రొఫెసర్లు కూడా అందుబాటులో లేరని ఆయన అన్నారు. ఓపిలో వైద్యులు లేరని ఫోన్లు చేస్తే ఆపరేషన్ థియేటర్ల వద్ద ఉన్నామని చెబుతున్నారని ఆయన చెప్పారు. వైద్యుల పని తీరును మార్చుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఆసుపత్రిలో పని చేసే వైద్యులు ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు విధులు నిర్వర్తించాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. కొంతమంది వైద్యులు ఓపి ల వద్ద ఉండటం లేదని సిఎం కార్యాలయానికి అనేక మంది ఫిర్యాదులు చేసినట్లు ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం వైద్య రంగంలో అనేక మార్పులు తీసుకుని వచ్చి వైద్యాన్ని ప్రజలకు చేరువ చేస్తోందని ఆయన చెప్పారు. ఈ పరిస్థితుల్లో వివిధ విభాగాధిపతులు ఒపిలో విధులకు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో కార్డియాలజీ విభాగం హెచ్ ఒడి డాక్టర్ శ్రీకాంత్, గ్యాస్ట్రో ఎంటరాలజి హెచ్ ఓ డి డాక్టర్ కవిత, సివిల్ సర్జన్ ఆర్ యం డాక్టర్ సతీష్ కుమార్, డాక్టర్ ఝాన్సీ, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆశ సజని పాల్గొన్నారు.

లఘు ఉద్యోగ భారతి రాష్ట్ర కార్యదర్శిగా తులసి యోగిష్

ప్రజాశక్తి-గుంటూరు


తులసి యోగిష్‌ను అభినందిస్తున్న అనంత్ తదితరులు

సూక్ష్మ, చిన్న తరహా, మధ్య తరహా పరిశ్రమల అభ్యున్నతి, సేవలకు జాతీయ స్థాయిలో 1995లో ఏర్పాటైన 'లఘు ఉద్యోగ భారతి' రాష్ట్ర స్థాయిలో తమ సేవలను విస్తృత పరిచేందుకు మంగళవారం స్థానిక అరండల్‌పేటలోని యోగి భవన్‌లో సమావేశం నిర్వహించారు. లఘు ఉద్యోగ భారతి ఆంధ్రప్రదేశ్ ఇన్‌ఛార్జి, నేషనల్ వర్కింగ్ కమిటీ సభ్యులు జి.అనంత్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఎస్‌బిఐ అరండల్‌పేట బ్రాంచి చీఫ్ మేనేజర్ ఎన్.ప్రభాకరర్‌రావు, తులసీ గ్రూపు సంస్థల ఛైర్మన్ తులసి రామచంద్రప్రభు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసి యోగిష్ లఘు ఉద్యోగ భారతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనట్లు స్టేట్ ప్రెసిడెంట్ మాదాల వెంకటేశ్వరరావు ప్రకటించారు. ఈ సందర్భంగా తులసి యోగిష్ తనను ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. లఘు పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. తులసి రామచంద్రప్రభు మాట్లాడుతూ ఎంఎస్‌ఎంఇ సంస్థలు దేశాభివృద్ధికి వెన్నెముక వంటివని అన్నారు. ఈ పరిశ్రమలలో ముదు వనరులను సక్రమంగా వినియోగించుకోవటం, వృధాను తగ్గించుకోవటం వంటి అంతర్గత సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకున్నప్పుడే బహిర్గత సమస్యలను కూడా తగ్గించుకునే అవకాశం ఉంటుందని సూచించారు. కార్యక్రమంలో లఘు ఉద్యోగ భారతి జిల్లా సభ్యులు, సత్యా ఇంపెక్స్ మేనేజింగ్ డైరెక్టర్ తోట రామకృష్ణ, మహేష్ స్పైసెస్ మేనేజింగ్ డైరెక్టర్ వై.శ్రీనివాస్, పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.

అభివృద్ధికి పేదరికం అడ్డు కాకూడదు

ప్రజాశక్తి-గుంటూరు


స్కాలర్‌షిప్ అందచేస్తున్న బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి

విద్యార్జనలో పేదరికం కొలమానం కాదని, దాతలు అందిస్తున్న చేయూతకు తోడు స్వయం ప్రతిభతో విద్యార్థినిలు తాము అనుకున్న లక్ష్యాలను సాధించాలని బొమ్మిడాల కష్ణమూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ బొమ్మిడాల శ్రీకష్ణమూర్తి పేర్కొన్నారు. స్థానిక సాంబశివపేట ప్రభుత్వ మహిళా కళాశాలలో పేద, ప్రతిభావంతులైన విద్యార్థినిలు 12 మందికి రూ.1,65,000లు ఉపకార వేతనాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ వి.ఆర్ జోత్స్నకుమారి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ఫౌండేషన్ ద్వారా శ్రీకష్ణమూర్తి అందిస్తున్న ఆర్థిక సహాయం ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా ఉందని తెలియజేశారు. కార్యక్రమంలో స్కాలర్‌షిప్ కమిటీ సభ్యులు డాక్టర్ ప్రవీణ్‌కుమార్, డాక్టర్ కుటుంబరావు, డాక్టర్ పి.విజయలక్ష్మి, ఫౌండేషన్ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.